ప్రజాశక్తి

ఆదివారం 20 జులై 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

30 శాతం పెండింగ్!?

- అందరికీ అందని తల్లికి వందనం సొమ్ము
- రెండో విడత ఖాతాల్లో జమపై ప్రతిష్టంభన
- తిరస్కరణకు కారణాలు చెప్పాలంటున్న ఎమ్మెల్యేలు
- సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం నిధులు మహిళల ఖాతాల్లో జమపై ప్రతిషంభన ఏర్పడింది. గత నెల 12 నుంచి 18 మధ్య ఎంపిక చేసిన వారిలో 70 శాతం మందికి ఒక్కొక్కరికి రూ. 13 వేలు చొప్పున జమ అయ్యాయి. గుంటూరు,పల్నాడు జిల్లాల్లో 4.48 లక్షల మందికి తల్లికి వందనం మంజూరు అయినట్టు ప్రకటించినా ఆచరణలో ఇప్పటి వరకు నిధులు పొందిన వారు 3.23 లక్షల మందికి మాత్రమే నిధులు జమ అయినట్టు తెలిసింది. ఆరుసూత్రాల అంశాల ఆధారంగా మొదటి విడతలో ప్రభుత్వం నిర్ధేశించిన అనర్హుల జాబితాల్లోని వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో గ్రీవెన్సును నమోదు చేసుకోమని ఆదేశించారు. ఈ మేరకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అనర్హుల జాబితాల్లో పేర్లు ఉన్న వారంతా తమ గ్రీవెన్సును సచివాలయాల్లో సమర్పించారు. అయితే వీరిలో కొంత మందికి అంగీకార జాబితాల్లో పేర్లు వచ్చాయి. రెండో విడత జులై 5 నుంచి నిధులు జమవుతాయని భావించినా ఇంత వరకు జమ కాలేదు.

వైసిపి హయాంలో అమలు చేసిన అమ్మఒడికి ఉన్న నిబంధనలను కూటమి ప్రభుత్వం కూడా అమలు చేసింది. గతంలో ఉన్న ఆరెంచల ఆంక్షలు ఇప్పుడు కూడా అమలు చేయడం వల్ల ఎక్కువ మంది అనర్హుల జాబితాల్లో నిలిచారు. విద్యార్థులు, వారి తల్లి, తండ్రి లేక సంరక్షకుల ఆధార్ నంబర్లు చెల్లుబాటులో ఉండాలి. కుటుంబ ఆదాయం నెలకు గ్రామాల్లో రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలు మించి ఉండరాదు. పట్టణాల్లో 1000 చదరపు అడుగులకు మించిన విస్తీర్ణంలో ఇల్లు ఉండకూడదు. భూములు మాగాణి అయితే 3 ఎకరాలు, మెట్ట 10 ఎకరాలకు మించి ఉండరాదు. ఇంట్లో ఎవ్వరికీ నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు. సరాసరి నెలకు 300 యూనిట్లకు మించి కరెంటు వినియోగం ఉండరాదు. ఆదాయం పన్ను చెల్లించేవారు ఈ పథకానికి అనర్హులుగా పేర్కొన్నారు. అయితే ఎక్కువ మంది 300 యూనిట్ల విద్యుత్ వినియోగం కింద అనర్హులుగా నిలిచారు. నవోదయ విద్యా సంస్థలు, ప్రైవేటు పాఠశాలల్లో సిబిఎస్ఇ విధానంలో చదువుతున్న వారిలో కొంత మందిని పక్కన పెట్టారని రెండో విడత జమ అవుతాయని చెబుతూ వచ్చారు. ఇంత వరకు వారికి జమ కాలేదు.

2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో గుంటూరు జిల్లాలో మొత్తం 2,97,993 మంది విద్యార్థులు చదివారు. కానీ ప్రభుత్వం రెండు

2లో

స్మార్ట్ మీటర్ల ప్రమాదం, విద్యుత్ సరఫరా ధరల ప్రమాదాన్ని వివరిస్తున్న సిహెచ్.బాబూరావు

స్మార్ట్ మీటర్లను అడ్డుకోండి

- మీకు సిపిఎం అండగా నిలుస్తుంది - 5న సచివాలయాల వద్ద ధర్నాలు
- ప్రజలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు పిలుపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఎవరైనా వస్తే ప్రజలంతా ఐక్యంగా అడ్డుకోవాలని, అందుకు సిపిఎం అండగా ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు ప్రజలకు పిలుపిచ్చారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో సిపిఎం బృందంతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రమాదాన్ని ప్రజలకు వివరించారు. పలు కుటుంబాల వారు తమకు పెరిగిన విద్యుత్ బిల్లులను నాయకులుకు చూపించి వాపోయారు. ఒక బిల్లును బాబూరావు పరిశీలించి అసలు కరెంటు వాడుకున్న బిల్లు రూ.200 అయితే అదనంగా రూ.500 వేశారని వివరించారు. విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ఎన్నికలప్పుడు చెప్పిన కూటమి ప్రజల్ని మోసం చేసిందన్నారు. అదాని కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తున్నారని విమరించారు. అప్పుడు మోడీ చెప్పాడని గత వైసిపి ప్రభుత్వం మొదలుపెట్టింది. ఇప్పుడు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కొనసాగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు పనిచేయాలంటే ముందుగా కొంత డబ్బు చెల్లించి రీఛార్జింగ్ చేయించుకోవాలని, కరెండు వాడే సమయం ఆధారంగా రేటు ఉంటుందని, ముందుగానే రీఛార్జి చేసుకోకుంటే విద్యుత్ సరఫరాను ఆపేస్తారని చెప్పడంతో పలువురు మహిళలు ఆవాక్కయ్యారు. ఇది

2లో



పసుపు రైతులకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో 2024 జనవరిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారంను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. ఈ ప్రమాదంలో మొత్తం 308 మంది రైతులు, ట్రేడర్లు నష్టపోయారు. వీరిలో 294 మంది రైతులు, 14 మంది ట్రేడర్లు ఉండగా, వీరంతా కలిపి దాదాపు 23 వేల పసుపు బ్యాగులు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేశారు. ఈ నష్టానికి అంచనా విలువ సుమారు రూ.45 కోట్లుగా అంచనా వేశారు. బీమా

2లో

సిఎలు వృత్తి నైపుణ్యం పెంచుకోండి

విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ సూచన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చార్టర్డ్ అకౌంటెంట్స్ వృత్తినైపుణ్యత పెంచుకుంటే తిరుగుండదని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. స్థానిక బండ్లమూడి గార్డెన్స్‌లో శనివారం సిఎ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం అన్నారు. గుంటూరులో వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా

2లో

జీతం పెంపుదలపై స్పష్టతివ్వని మంత్రి

- అన్ని రకాల కార్మికుల సమస్యలనూ పరిష్కరించాలి
- మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికుల సమ్మె శిబిరంలో ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మె శనివారం ఏడో రోజు చేరగా పారిశుధ్య, ఇతర కార్మికులు చేస్తున్న సమ్మె మూడో రోజు చేరింది.

మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరం వద్ద వంటావార్పుతో నిరసన తెలిపారు. శిబిరాన్ని ఉమామహేశ్వరరావు సందర్శించి మాట్లాడుతూ మంత్రి నారాయణతో శుక్రవారం రాత్రి చర్చించామని, ఎంత పెంచుతారో చెప్పకపోవడంతో కార్మికులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తాము

2లో

స్థాపితం : 2001 సెల్ : 88866 61005, 88866 61006

ది కాకతీయ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ త్రిఫ్ట్ & క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లి., తెనాలి.

(రి.నెం. A.M.C./ G.N.T./ D.C.O./ 2001/532)

కొత్తపేట, తెనాలి

సర్వసభ్య సమావేశము

తేది : ది.10-08-2025 ఆదివారం ఉదయం గం॥ 10-00 లకు

వేదిక : తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం, కొత్తపేట, తెనాలి.

ది కాకతీయ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ త్రిఫ్ట్ & క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లి., తెనాలి యొక్క 2024-2025 సంవత్సరపు సర్వసభ్య సమావేశము శ్రీ దావులూరి లక్ష్మీకాంతారావు ఛైర్మన్ గారి అధ్యక్షతన జరుగుతుంది. కావున సొసైటీ సభ్యులందరు ఈ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

ఎజెండా

1. సొసైటీ యొక్క 2024-2025 సం॥ పరిపాలనా నివేదికను ఆమోదించుట గురించి.
2. సొసైటీ యొక్క 2024-2025 సం॥ ఆడిట్ రిపోర్టును ఆమోదించు విషయము.
3. 2025-2026 సం॥ అంచనా బడ్జెట్‌ను ఆమోదించు విషయము.
4. 2024-2025 సం॥ అంచనా బడ్జెట్‌కు మించి అయిన ఖర్చులను ఆమోదించు విషయము.
5. 2025-2026 సం॥ సొసైటీ లెక్కలను తనిఖీ చేయుటకు ఆడిటర్ గారిని నియమించుట గురించి మరియు వారి ఫీజును నిర్ణయించుట గురించి.
6. షేరు హోల్డర్స్‌కు 2024-2025 సం॥ నకు వారి షేరు ధనముపై వడ్డీ ఇచ్చు విషయము.
7. అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశములు.

ఇట్లు
కనమర్లపూడి ఝాన్సీలక్ష్మి
సెక్రటరీ

తెనాలి
ది.11-07-2025

30 శాతం పెండింగ్!?

(మొదటి పేజీ తరువాయి)

లక్షల రెండు వేల మందిని తొలి విడత అర్హులుగా పేర్కొన్నారు. ఇంకా 95 వేల మంది పెండింగ్‌లో ఉన్నారు. మొత్తం 2.02 లక్షల మందిని ఈ పథకం కింద ఎంపిక చేసినట్లు ప్రకటించినా ఇప్పుటి వరకు 1.40 లక్షల మంది విద్యార్థులకే మాత్రమే నిధులు జమయ్యాయి. పల్నాడు జిల్లాలో 3,00,961 మంది విద్యార్థులు ఒకటి నుంచి 10 వరకు చదివినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 2.47 లక్షల మంది విద్యార్థులనే అర్హులుగా పేర్కొన్నారు. వీరిలో 75 వేల మందికి ఇంకానిధులు రాలేదు. వీరికి ఎప్పటికి నిధులు జమ అవుతాయన్నదీ స్పష్టత లేదు. ఒకటో తరగతికి ఈ ఏడాది కొత్త చేరే వారు, టెన్తు నుంచి ఇంటర్ ఫస్టు ఇయర్ చదివే వారి పేర్లు కొత్తగా నమోదు చేసినా ఇంత వరకు వారికి నిధులు రాలేదు. కొంత మంది తల్లుల పేర్లు అర్హత, లేక అనర్హత జాబితాల్లో లేవు. కొంత మందిని ఎందుకు మినహాయించారో అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. వీరిని గ్రీవెన్సులో దరఖాస్తు చేయమని సూచించారు. జూన్ 20లోగా సచివాలయాల్లో గ్రీవెన్సులో దరఖాస్తు చేసినా ఇంత వరకు వారికి కూడా మంజూరు కాలేదు.

చాలా మంది తల్లిదండ్రులకు పిల్లలకు సంబంధించి యుడిఐఎస్‌ఇ నంబరు చాలామంది తల్లులు సకాలంలో గ్రీవెన్సు ఇవ్వలేకపోయారు. 300 యూనిట్ల కరెంటు బిల్లులకు తమకు సంబంధం లేకపోయినా అనర్హులుగా పేర్కొన్నారని పలువురు వాపోయారు. తమ పేరున కారు లేదా ఐటి రిటర్నులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు పలువురు మహిళలు ఇబ్బందిపడ్డారు. గుంటూరులో 2012లో వ్యాపారం చేసి ప్రస్తుతం ప్రైవేటు ఉద్యోగం చేసే ఒక వ్యక్తికి ఐటి రిటర్నును సాకుగా చూపి అనర్హత జాబితాల్లో చేర్చారు. తాను ఐటి చెల్లించి పదేళ్లయ్యిందని, ఆయన కలెక్టర్‌కు గ్రీవెన్సులో ఫిర్యాదు చేశారు. 1000 అడుగుల స్థలంలో ఉన్న ఇంటిలో ఉన్నందుకు కొంత మందిని అనర్హతగా పరిగణించారు. ఇంటిని మ్యాపింగ్ చేయడం వల్ల అద్దెకు ఉంటున్నా తాము నష్టపోయామని పొన్నూరుకు చెందని మరో మహిళ వాపోయారు.

సిఎలు వృత్తి నైపుణ్యం పెంచుకోండి

(మొదటి పేజీ తరువాయి)

సిఎలు వస్తున్నారన్నారు. డాక్టర్లు, ఇంజినీర్లకంటే సిఎ చదువుతున్న 10 వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ అని ఆయన తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతమని, గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సిఎలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారన్నారు. సిఎ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యంమని, సిఎ కోర్సు కష్టతరమైనా యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుందని చెప్పారు. సిఎ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుందని, ఆ బ్రెయిన్ చార్టర్డ్ ఎకౌంటెంట్‌దేనని అన్నారు. సిఎల భాగస్వామ్యంతో అవినీతికి చెక్ పడుతుందన్నారు. సిఎ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదని, జీవితానికి మణిహారం లాంటిదని ఉద్బోధించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి విధానాల రూపకల్పనలో సిఎలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి.నరేష్ పాల్గొన్నారు.

కుడికాల్వ ఆయకట్టు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట మండలం లింగంగుంట్ల గ్రామం పరిధిలోని ఎన్‌ఎస్‌పి కాలనీలో నాగార్జునసాగర్ కుడికాల్వ ఆయకట్టు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం శంకుస్థాపన చేశారు. కలెక్టరేట్, జిల్లా పోలీస్ పేరెడ్ గ్రౌండ్ మధ్యలో ఉన్న 50 సెంట్ల స్థలాన్ని భవన నిర్మాణం కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాలపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పులిమి రామిరెడ్డి, కూటమి నాయకులు, ఎన్‌ఎస్‌పి అధికారులు పాల్గొన్నారు.

అర్ధవార్షిక నేరాలపై సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డ్రగ్స్, గుట్కా, గంజాయి రవాణా, వినియోగం అరికట్టేందుకు పోలీసు శాఖ అధికారులు సమర్థవంతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో ఏ1 కన్వెన్షన్‌లో పల్నాడు జిల్లా ఎస్.పి కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా న్యాయాధికారి ఎన్.సత్యశ్రీ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు, మహిళలు, వృద్ధులపై దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోక్సో కేసులు, ర్యాగింగ్ వలన కలిగే అనర్థాలు చట్టాలపై పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మైనర్లు వాహనాలు నడపడం, ఓవర్ లోడింగ్ వంటి అంశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ సరుకుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని చెప్పారు. ఎస్‌పి మాట్లాడుతూ దర్యాప్తు వేగవంతం చేసి ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలన్నారు. ప్రజలలో పోలీసు శాఖపై నమ్మకం పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేర ప్రభావిత ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, శక్తి టీంల ద్వారా మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల నియంత్రించాలని చెప్పారు. పల్లెనిద్ర, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువకావాలన్నారు. జడ్జి ఎన్.సత్యశ్రీ మాట్లాడుతూ వేగవంతమైన దర్యాప్తు, సమయానికి న్యాయపరమైన ఆధారాలు సమర్పించడం, సాక్షుల హాజరును నిర్ధారించే చర్యలు, వారిని రక్షించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలలో పోలీసు వ్యవస్థను ఇంకా బలోపేతం చేయాలని ప్రత్యేక నిఘా వర్గాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత వివరించారు. కేసుల పరిష్కార శాతం మెరుగుపరచడంలో పోలీసు పాత్ర కీలకమన్నారు. అనంతరం ఆయా కేసులలో పురోగతి సాధించిన పోలీసు సిబ్బందిని అధికారులు సత్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి, ఉమ్మడి గుంటూరు జిల్లా ఫోరెన్సిక్ శాస్త్రవేత్త రవికుమార్ పాల్గొన్నారు.

రొంపిచర్లలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' సభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసిపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.మండల కేంద్రమైన రొంపిచర్లలో 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' సమావేశం శనివారం నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలప్పుడు ఇంటింటికీ వెళ్లిన కూటమి నాయకులు ఒక బాండు చేతులో పెట్టి, ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందని ప్రచారం చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్-6 పథకాలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. హామీలను కూటమి అమలు చేసేవరకు వైసిపి పోరాటం చేస్తుందన్నారు. ఏడాదిగా పింఛన్ల కోసం వితంతువులు, వృద్ధులు ఎదురుచూస్తున్నారని, రైతులకు అన్నదాత సుఖీభవ, వితంతువులకు పింఛన్లు ఇస్తామని జీవో విడుదల చేసి ఇంకా ఇవ్వలేదని విమర్శించారు.

సబ్సిడీపై విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - నకరికల్లు

రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రైతులకు విత్తనాలను ఆయన శనివారం పంపిణీ చేశారు. జాతీయ ఆహార భద్రతా పథకం మరియు పోషక ఆహార పథకం ద్వారా కంది, మినుము విత్తనాలు సబ్సిడీపై ఇస్తామన్నారు. ఈ సందర్భంగా కంది ఎల్‌ఆర్‌జి 52 రకం 100 కిట్లు, మినుము విబిఎన్ 8 రకం 56 కిట్లు, టిడిజి 104 రకం 98 కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్.సౌరయ్య, డి.నాగేశ్వరావు, పి.వెంకట కోటయ్య, డిఎల్‌డిఒ హరి ప్రసాద్, ఎంపిడిఒ కాశయ్య, ఏవో దేవదాసు, ఈవోపిఆర్‌డి కె.వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

పసుపు రైతులకు చెక్కుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలతో చర్చించి దాదాపు ఏడాదిన్నర తరువాత పరిహారం పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బీమా కంపెనీతో నిరంతర చర్చలతో రూ.36 కోట్లకు పైగా క్లెయిమ్ తెప్పించగలిగామన్నారు. మొత్తం బీమా పరిహారంలో రూ.20 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్లగా, రూ.4.75 కోట్లు ట్రేడర్లకు, మరో రూ.10 కోట్లు శుభం కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యానికి విడుదలయ్యాయని తెలిపారు. క్వింటాళ్‌కు రూ.7 వేల చొప్పున నష్టాన్ని అంచనా వేసి, ఆ దిశగా చర్యలు ప్రారంభించామన్నారు. ఇంకా రైతులకు అందాల్సిన రూ.21 కోట్ల వ్యత్యాసం చెల్లింపుపై కేంద్రం, రాష్ట్ర స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయని, పూర్తిగా న్యాయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవతేజ మాట్లాడుతూ నష్టపోయిన పసుపు రైతులకు కొంత భాగం నగదు మాత్రమే అందిస్తున్నామని, త్వరలోనే మిగిలిన నష్ట పరిహారం అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రూ.20,54,32,209 చెక్కును బాధిత రైతులకు కేంద్ర మంత్రి, జెసితోపాటు తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా అందించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్‌ఎస్‌కె ఖాజావలి, డీసీఎంఎస్ చైర్మన్ వి.హరిబాబు, మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యన్నారాయణ చౌదరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బీమా సొమ్మును నిరాకరించిన రైతులు

ప్రజాశక్తి - తెనాలి

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదంలో పసుపు నష్టపోయిన రైతులు పరిహారం కోసం ఏడాదిన్నరగా పోరాడుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం క్వింటాళ్‌కు రూ.7 వేల చొప్పున పరిహారం అందించేందుకు ఒప్పుకొన్న నేపథ్యంలో సబ్ కలెక్టర్ సంజనా సిన్హా నుంచి బీమా సొమ్ము తీసుకోవాల్సిందిగా రైతులకు శనివారం సమాచారం అందింది. ఈ నేపథ్యంలో పసుపు రైతుల సంఘం నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, ములకా శివసాంబిరెడ్డితో కలిసి రైతులు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే రూ.20 కోట్ల బీమా సొమ్ము మాత్రమే వచ్చిందని, ఎంపీ డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ కార్యాలయం నుంచి చెక్కులు తీసుకోవాల్సిందిగా సబ్ కలెక్టర్ చెప్పారు. దానిని తీసుకునేందుకు రైతులు నిరాకరించారని, బీమా సొమ్ము మాత్రమే తీసుకుంటే క్వింటాళ్‌కు రూ.4వేలు మాత్రమే దక్కుతుందని, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నుంచి కూడా పరిహారాన్ని వసూలు చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.7 వేల చొప్పున చెల్లించాలని కోరారు. వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ తాను స్వయంగా దాచుకున్న పసుపు ప్రమాదంలో నష్టపోయానని, పరిహారం దక్కుతుందని ఆశించినా ఫలితం లేకపోయిందని, తాను దాచుకున్న పసుపు తనకు అప్పగించాలని కోరారు. కొల్లిపరకు చెందిన మరో రైతు బొమ్మారెడ్డి నాగసుజాత.. తనకున్న రెండు ఎకరాలతో పాటు పదెకరాలు కౌలుకు సాగుచేసి రూ.50 లక్షల పసుపును కోల్డ్ స్టోరేజ్‌లో దాచుకుంటే ప్రమాదంలో బుగ్గి పాలు అయిందని, ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే బీమా సొమ్ము ఏ మూలకు సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారని ములకా శివసాంబి రెడ్డి తెలిపారు. రైతులంతా కలిసి గుంటూరు ఎంపీ కార్యాలయానికి వెళ్లారన్నారని ఆయన తెలిపారు.

స్మార్ట్ మీటర్లను అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

తమకు చాలా నష్టమని ఆవేదనకు గురయ్యారు. బాబూరావు మాట్లాడుతూ రెండు కోట్ల మీటర్లను తొలగించి ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రభుత్వం యత్నిస్తోందని చెప్పారు. 7 మెగావాట్ల విద్యుత్తు ఒప్పందంలో జగన్ ఆదాని మధ్య రూ.1750 కోట్లు అవినీతి జరిగిందంటూ ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేసు వేసిన కేసు ఇంకా కోర్టులోనే ఉందని, అదే ఒప్పందాన్ని కూటమి కొనసాగిస్తోందని విమర్శించారు. రూ.17,458 కోట్లు సర్దుబాటు చార్జీలు జనంపై ఇప్పటికే రుద్దారని, వైసీపీ ప్రభుత్వం వేసిన సుంకాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా, సర్దుబాటు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఎత్తివేయాలని ప్రజావేదిక ఆధ్వర్యంలో వచ్చేనెల 5న జరిగే ధర్నాలకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, సిపిఎం పట్టణం, మండలాల కార్యదర్శులు డి.విమల, పి.మహేష్, నాయకులు జి.మల్లేశ్వరి, పి.సూర్యప్రకాశరావు, కెశివదుర్గారావు, ఉజవీరబ్రహ్మం, జె.రాజకుమార్, జి.రజిని, బాలకృష్ణ పాల్గొన్నారు.

జీతం పెంపుదలపై స్పష్టతివ్వని మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

సమాధానమిచ్చామని తెలిపారు. ఈనెల 21వ తేదీన ఇంజనీరింగ్ కార్మికులకు జీవో వచ్చే అవకాశం ఉందని, ఆ జీవోతోపాటు అన్ని రకాల కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బదిలీ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఎం.బుక్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 12వ పిఆర్సి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్‌ను రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులను అధికారులు, టిడిపి నాయకులు బెదిరిస్తున్నారని, అయినా యూనియన్ బెదరబోదని స్పష్టం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.రవి మాట్లాడుతూ జీవో 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. వర్షాల నేపథ్యంలో పారిశుధ్య సమస్య తీవ్రమవుతుందని, ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎం.బాలాజీ, వివి జవహర్లాల్, జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, ఇ.అప్పారావు, యు.దుర్గారావు, ఏపీ కె.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరమ్మ, వై.శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమ్మె శిబిరం వద్ద ఎమ్మెల్యే హామీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సందర్శించి మాట్లాడారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లానని, త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సిలార్ మసూద్, కార్మికులు పాల్గొన్నారు.

రాజధాని రైతులకు 138 ప్లాట్ల కేటాయింపు

ప్రజాశక్తి - తుళ్లూరు : అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు 138 రిటర్నబుల్ ప్లాట్లను సిఆర్‌డిఎ అధికారులు కేటాయించారు. విజయ వాడలోని సి ఆర్ డి ఎ కార్యాలయంలో శనివారం 59 మంది రైతులకు ఈ- లాటరీ ద్వారా 91 నివాస, 47 వాణిజ్య ప్లాట్లు అప్పగించారు. నవులూరు 2, కురగల్లు 1, నిడమర్రు 1,2, అబ్బరాజుపాలెం, అనంతవరం, రాయపూడి 1, 2, తుళ్లూరు 1, 2, లింగాయ పాలెం, బోరుపాలెం, నెక్కల్లు, ఉద్దండరాయునిపాలెం, ఉండవల్లి గ్రామాల రైతులు ప్లాట్లను పొందారు. ల్యాండ్స్ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి డేవిడ్ రాజు మాట్లాడుతూ, ప్లాట్లుకు సంబధించి భౌగోళిక సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా జీఐఎస్ సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు : స్వచ్ఛ గుంటూరులో భాగంగా నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేధానికి కఠిన చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక బందావన్ గార్డెన్స్‌లోని ఎన్‌టిఆర్ స్టేడియం నుండి లాడ్జి సెంటర్ వరకు ర్యాలీ, మానవహారం, స్వచ్ఛప్రతిజ్ఞ, స్టేడియంలో క్లాత్‌వెండింగ్ మెషిన్ ప్రారంభ కార్యక్రమాల్లో మేయర్ రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) సుధేష్ణసేన్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గళ్లా మాధవి, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు అందించే వెండింగ్ మెషిన్లను గాంధీ పార్క్, ఎన్‌టిఆర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేశామని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. తొలుత ఎన్టీఆర్ స్టేడియంలో ఎమ్మెల్యే మాధవి జిఎంసి ఏర్పాటు చేసిన రూ.20కే క్లాత్‌బ్యాగ్ ఇచ్చే వెండింగ్ మెషిన్‌ని, అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లాడ్జి సెంటర్ లో మానవహారం చేపట్టి, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, ప్రజలకు ఐటిసి, మానవత సంస్థలు సహకారంతో గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏడిఆర్ఎం రమేష్ కుమార్, సీనియర్ డిపిఓ షహబాజ్, డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం ఇరుకుపాలెం కాపురస్తుడు దరువూరి శ్రీనివాసరావు తండ్రి లేట్ దరువూరి శ్రీరాములు కు చెందిన ఒరిజినల్ దస్తావేజు పోయినవి. ఇరుకుపాలెం గ్రామ. పరిధిలోని మాదల రెవిన్యూ గ్రామం లో డి.నెం 474-3Aలో 0.21 సెంట్ల ఖాళీ స్థలానికి సంబంధించిన దస్తావేజు నెంబర్ 2543/1962 పోయినవి. 16-07-2025 తేదీ న ఇరుకుపాలెం నుండి ద్విచక్ర వాహనం పై ముప్పాళ్ళ వెళుతుండగా మార్గమధ్యంలో దస్తావేజులు పోయినవి. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు. సైవయంగా తెచ్చిఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
దరువూరి శ్రీనివాసరావు
తండ్రి దరువూరి శ్రీరాములు (లేట్),
ఇరుకుపాలెం, ముప్పాళ్ళ మండలం, పల్నాడు జిల్లా
సెల్ నెం హోమీ 8297820298

ఫిట్స్‌తో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండలపరిధిలోని అంగలకుదురు గ్రామ సమీపం సదరన్ హోం వద్ద సుమారు 50 సంవత్సరాలు వయసు గల గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ వచ్చి రోడ్డుపై కుప్పకూలాడు. గమనించిన వాహన చోదకులు 108 ద్వారా సమాచారం అందించి తెనాలి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వ్యక్తి శనివారం మృతి చెందినట్లు తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగలకుదురు గ్రామ విఆర్ఓ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

We have been duly instructed by our clients 1) Chandu Santhi Kumar S/o. Venkata Rao, 2) Chandu Adi Lakshmi, W/o. Santhi Kumar, R/o. Erukalapudi Village, Tenali Mandal, Guntur District do hereby inform the general public.

1) 1) Grandhi Subbarayudu alias Subbaiah, his son 2) Grandhi Venkata Ratnam, his minor sons 3) Grandhi Koteswara Rao, 4) Grandhi Lakshminarayana, 5) Grandhi Rama Krishna Rao, 6) Grandhi Mohana Rao, 7) Grandhi Sambasiva Rao Nos. 3 to 7 rep. by their father Grandhi Venkata Ratnam all R/o.Ramachandrapura Agraharam, Guntur jointly executed a Regd. Sale Deed on 26-09-1949 vide Doc. No.2740/1949 at SRO, Duggirala in favour of Desaboina Hari Dasu S/o.Desaboina kotaiah, R/o.Erukalapudi Village, Hamlet of Gudivada, Tenali Taluq, Guntur District to an extent of Acs. 0.50 cents of Seri Dry Land bearing D.No.543/2.

2) Likewise, one Mingu Gopalam, S/o.Mingu Guravaiah, R/o.Erukalapudi Village, Tenali Taluq executed a Regd. Sale Deed on 09-06-1951 vide Doc. No.2246/1951 at SRO, Duggirala in favour of Desaboina Hari Dasu S/o. Desaboina kotaiah, R/o.Erukalapudi Village, Hamlet of Gudivada, Tenali Taluq, Guntur District to an extent of Acs. 0.25 cents of Seri Dry Land bearing D.No.544.

3) Later, 1) Desaboina Satyanarayana, S/o. Desaboina Hari Dasu his son 2) Desaboina Haranadh Babu, 3) Desiboina Krishna Murthy, 4) Desaboina Murali, 5) Desaboina Veeraiah, both R/o.Erukalapudi Village, Hamlet of Gudivada acquired their ancestral property and the same executed a Regd. Sale Deed on 24-02-2000 vide Doc. No.203/2000 at SRO, Duggirala in favour of Chandu Venkata Santhi Kumar, S/o.Chandu Venkatrao, R/o. Erukalapudi Village, Hamlet of Gudivada, Guntur District to an extent of Acs.0.35 cents or 1416.40 sq. mts., of Dry Land bearing D.No.544/1A, 544/2, 545/2A of Gudivada Village.

That, one Pandi Samba Siva Rao, S/o. Kotaiah succeed from his ancestors to an extent of 145. sq. yards of site bearing D.No.279/B1,B2 of Kathevaram village. The said Pandi Samba Siva Rao executed regd. Sale deed on 21-09-1996 vide document No.2332/1996 at SRO Tenali in favour of Kongala Hanumantha Rao, S/o. Pitchaiah, R/o. Tenali village and Mandal for an extent of 145. sq. yards of site bearing D.No.279/B1,B2. The said Kongala Hanumantha Rao died intestate leaving behind him his wife vijaya lakshmi and minor daughter pujitha as his legal heirs, and they subsequently executed a regd. Sale deed on 27-05-1998 vide document No.1351/1998 at SRO Tenali in favour of Chandu Adi Lakshmi for an extent of 145. sq. yards of site reciting in the said document that they are only the legal heirs of deceased Kongala Hanumantha Rao stating that they are only the absolute owners of the notice mentioned schedule property got a clear, absolute, unencumbered, undisputed title, possession and enjoyment over the schedule property and they have every right and entitlements to assign, convey, grant and transfer all sorts of rights, title, possession and enjoyment.

If anyone has objections, claims, encumbrances like mortgages, charges, liens, leases, licenses, litigations, injunctions, attachments, third party claims, minor disputes, any kind of transactions, agreements, understandings etc., over the below mentioned schedule properties, within 7 days from the date of publication either to us or to our clients, with the documentary evidence, failing which the properties covered under schedule mentioned properties will be treated as objection-less and if anyone claims right, claim, objection after lapse of the due date will not be considered and the same will not bind our clients or the documents.

Property covered under Doc.No.203/2000 @ SRO, Duggirala belonging to Chandu Venkata Santhi Kumar:

Guntur District, Duggirala Sub-District, within Erukalapudi Village Area, Gudivada Village D.No.544/1A, in which an extent of Acs.0.09 cents and D.No.544/2, in which an extent of Acs.0.01 cents, D.No.545/2A, in which an extent of Acs.0.48 cents, all the three D.Nos are contiguous totaling an extent of Acs.0.58 cents of land out of which an extent of Acs.0.35 cents is being bounded by:

East : Land belong to Chandu Subba Rao and Pasupuleti Appala Swamy etc.
South : Compound Wall belongs to Annadasu Kotaiah.
West : Land belongs to Annadasu Murthiah, China Venkaiah etc to some extent and 3 sq.yards wide joint galli to some extent.
North : Remaining land belongs to 1st Vendor i.e., Desaboina Satyanarayana.

Within these boundaries, an extent of Acs.0.35 cents of Land or 1416.40 sq. mts of site.

SCHEDULE OF THE PROPERTY COVERED UNDER DOC.NO.1351/1998 BELONGING TO CHANDU ADI LAKSHMI

Guntur District, Tenali Mandal, Tenali Sub-District, within Kathevaram Village, Kathevaram village survey No.279/B1,B2, Kathevaram village panchayat D.No.5-210, within Old ward No.7 an extent of 145. sq.yards or 113.50 sq.mts of vacant seri dry land s being bounded by:

East : 20 Links wide Panchayat Bazaar	33.0
South : Vacant site belongs to Veera Reddy	39.6
West : Vacant site belongs to Chinta Chalamaiah	33.0
North : Vacant site belongs to Lingala Chinna Saidulu and others	39.6

within these boundaries an extent of 145., sq.yards or 113.50 sq.mts of vacant site.

G.JAGADEESA CHANDRA BABU,.
NELAKUDITI ANURADHA
ADVOCATES, GANGARAJU MANSION,
DOOR NO.5-50-24A, 6/14 BRODIPET, GUNTUR-522 002.
CELL NO.94904 50566.

SUIT SUMMONS

IN THE COURT OF THE V ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR

O.S. No. 989 / 2021

Between:

Canara bank, Lam farm branch, rep. by it's Branch Manager. ... Plaintiff

And

M/s.Rythu Mitra Tractors & Farm Equipments, Rep.by it's Managing Partner Boina Krishna Chaitanya & Others. .... Defendants

To,

D-1:M/s.Rythu Mithra Tractors & Farm Equipments, Rep.by its Managing Partner Boina Krishna Chaitanya,S/o.Adinarayana, Office at Shop No.1. Phase 4, Indira Auto Nagar, Guntur.

D-2: Boina Krishna Chaitanya, S/o.Adinarayana, Managing Partner of M/s.Rythu Mithra Tractors & Farm Equipments: Both are presently residing at Door No. 4-34-26/1, Itha Nagar. Tenali-522201, Guntur Dt.

D-3: Javvaji Rama Rao, S/o. Pulla Rao, Partner of M/s.Rythu Mithra Tractors & Farm Equipments, R/o.Door No.5-23, Kunkalagunta Village- 522615, Nekarikallu Mandal, Guntur District.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని **ది:13-08-2025** కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును. **(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

వాయిదా తేది:13-08-2025.

ఆత్మకూరి ప్రేమ సాయి, వాది తరపు అడ్వకేట్,
6/13B బ్రాడీపేట, గుంటూరు, సెల్: 94926 88463

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), పిడుగురాళ్ళ

ఓ.యస్. నెం. 139/2018

ఆవుల వీరమల్లయ్య ....వాది

మరియు

రాయల నరసింహారావు మరియు 3 ఇతరులు .... ప్రతివాదులు

ప్రతివాది నెం 3 : చవినేని లక్ష్మి నరసమ్మ, భర్త: గురవయ్య, గృహిణి, నివాసం : ఎ-4 బ్లాక్, రాజీవ్ గృహకల్ప అపార్ట్‌మెంట్స్, అడవి తక్కెళ్ళపాడు పోస్టు, గుంటూరు రూరల్ మండలం.

పై నెంబరు దావాను వాది దావా షెడ్యూలు ఆస్తులపై స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ ది. 05-03-1992 కోరుతూ ప్రతివాదులు అయిన మీపై శ్రీయుత కోర్టులో దావా మరియు టెంపరరీ ఇంజక్షన్ కోరుతూ ఐ.ఏ. కూడా దాఖలు చేసి ప్రతివాది నెం.3 అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు, నోటీసులు పంపిననూ తీసుకోనందు వలన పేపరు ప్రకటన ద్వారా కోర్టు నోటీసులు తెలియజేయుటకు ఆర్డరు వేయటమైనది. పై నెంబరు దావా వాయిదా ది. 22-7-2025వ తేదీ అయివున్నది. కావున పై తెలిపిన కోర్టులో ప్రతివాది నెం.3 అయిన మీరు ది. 22-7-2025వ తేదీన స్వయంగా గానీ, మీ లాయరు ద్వారా గానీ హాజరు కావలసినదిగా తెలియపరచటమైనది. అలా లేనిపక్షంలో పై వ్యవహారాలు మీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

వాయిదాతేది : 22-7-2025

ఇట్లు
షేక్ మౌలాలి
వాది తరపు అడ్వకేట్.

ప్రకటన

మా క్లయింటు ప్రస్తుతం చెంచుపేట కైలాస్ భవన్ రోడ్డు, కాపురస్తులు ఖగ్గ సింగయ్య గారి భార్య ఖగ్గ అచ్చమ్మ అనుమతి పొంది తెలియజేయునది ఏమనగా,

ఆమె తన భర్త గార్కి కఠెవరం గ్రామంలో డి. నెం. 250/ఎ2 రు, డి.నెం. 250/ఎ6ను, డి. నెం. 250/ఎ5 తో కలిపి ఏకఖండముగా వున్న మింజుమలె ప్లాట్ నెం.14 అను స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు ది. 13-7-2025వ తేదీన చెంచుపేటలోని ఆటో ఎక్కి రైల్వేస్టేషన్‌కి వెళ్ళే దారిలో ఒరిజినల్ దస్తావేజులు వున్న కవర్ పోయినది. తెనాలి రిజిస్ట్రార్ ఆఫీసు నందు నెం. 982/2013 దస్తావేజుగా రిజిష్టర్ కాబడి వున్నది. ది. 12-6-2013వ తేదీన రిజిష్టర్ కాబడి వున్నది. పోయిన ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ దస్తావేజుపై ఎలాంటి వ్యవహారాలు చేసినా మా క్లయింట్‌ను బైండు చేయజాలవు. దస్తావేజులు దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

ఇట్లు
కె. శివశంకరరావు,
అడ్వకేట్,
తెనాలి, **మారీస్‌పేట, తెనాలి.**
ది. 19-7-2025 సెల్ : **9701997724**

IN THE COURT OF THE HON□BLE ADDL CIVIL JUDGE, (SENIOR DIVISION), NARASARAOPET

INSOLVENCY PETITION NO. 17/2025

Between

Potti Sesi Bhushan .... Petitioner

And

1) Jamili SrinivasaRao
2) Sri Leela Venkateswara Swamy Seva Samajam
3) Sri Ganga Raja Rajeswari Vayu Malleswarara Devastanam
4) Parchuri VenkateswaraRao
5) Kothuri UmaDevi
6) Jamili Lakshmi
7) Jamili Durga Praveena
8) Jamili Siromani
9) Jamili Kiran
10) Vura Padma
11) Atmakuri Haritha lakshmi Kinnera
12)Vemula Bhulakshmi
13) Vemula Dilip Kumar
14) Vemula SambasivaRao
15) Kopparavuri Ramu
16) Jujjuru Lakshmi
17) Sikhakolli Anil Kumar
18) Sikhakolli Surya Teja Narayana
19) Grandhi Venkata Lakshmi Narasimharao
20) Grandhi Ghaja Lakshmi
21) Grandhi Jagadeesh
22) Kunisetty Sivaprasad
23) Paramkusam Satyanarayana Deekshitulu
24) Taduvai Nageswararao
25) Bhavirisetty Rama Devi
26) Penugonda Mani Deepak
27) Penugonda Ratnakumari
28) Penugonda Vani
29) Bommisetty Sudharani
30) Bommisetty Venkata Rammohanrao
31) Bommisetty Sesha Padmavathi Sai
32) Potti Veeranjaneyulu
33) Chebrolu Kalyana Chekravarthy
34) Kakaraparthi Rajya Lakshmi
35) Bolisetty Vijaya Kumar
36) Aravapalli Veeresam
37) Vemuluri SambasivaRao
38) Vemuluri Naga Syamala Devi
39) Atmakuri SrinivasaRao
40) Aravapalli Harinatha Babu
41) Bhavan Sri SatyaSai Gomatha Seva Sangam
42) Anumolu NarayanaRao
43) D.V.PunnaRao
44) Reddy Kanaka Rajarao
45) Tavva Venkata Satynarayana
46) Sanagapalli Venkata SubbaRao
47) Kota Lakshmi Naryana
48) Kota Satya Vani
49) Chinni Mahesh
50) Chinni Venkata KoteswaraRao
51) Patchava Chidananda Ratnam
52) Nerela Manoj Kalyan Gupta
53) Nagasarapu Subbaraya Gupta
54) Nagasarapu Naga Rupesh Gupta
55) R.V.S.S Prasad
56) Rachamadugu Lakshmi Narayana
57) Majeti SubbaRao
58) Tadikamala SankaRao
59) Vutukuri SrinivasaRao
60) Boggarapu Narasimharao
61) Vandanapu SubbaRao
62) Vandanapu Puspha Valli
63) Kopparavuri Jaya Sree
64) Maddi Ramesh
65) Majeti NarayanaRao
66) Majeti Sesharatnam
67) Yelchuri Lakshmi Tejeswi
68) Yelchuri Bhagya Sri
69) Yelchuri Chnadra Sekhara Gupta
70) Vijaya Lakshmi Agencies
71) Kota Suresh
72) Sure Bhagya Lakshmi
73) Macherla Radha Krishna Murthy
74) Talla Rajeskhar Reddy
75) Telidevarapalli Kasi Jagannadharao
76) Katragadda Manjula
77) Tunuguntla Siva Surendra Vijaya Kumari
78) Kolisetty SrinivasaRao
79) Devaki Sai SrinivasaRao
80) Eluri VenkataRamaRao
81) Arvapalli Saraswathi
82) Kasula VenkataRao
83) Tallam MallikharjunaRao
84) Aravapalli MasthanRao
85) Mamidi SubbaRao
86) Shikakolli Ramesh Kumar
87) Burlagadda VenkateswaraRao
88) K.V. Anjaneyulu
89) Nagasarapu RamMohan Rao
90) Sarikonda Poorna Chendra Raju
91)Sarikonda Subbamma
92) Kattamuri Anjaneyulu
93) Kakaraparthi Sita Lakshmi Kumari
94) Murarisetty VenkateswaraRao
95) Matta Venkata Lakshmi Sivannarayana
96) Batchu Venkata Sridhar
97) Perumalla Srinivasararao
98) Devaki Siva Surendranath
99) Gunda Vamsi Krishna
100) Aravapalli Sailesh
101) Nandyala Lasya
102) Golla SrinivasaPrasad
103) Kothamasu Santa Kumari
104) Kunisetty Venkata Srinivasarao
105) A.R. Enterprises
106) Bald Electronics
107) Deepthi Communications
108) Electron Home Appliances
109) Empower technologies
110) Esquare
111) Everest Ahencies
112) G.M. Batteries
113) Haier Appliances India Pvt.Ltd
114) Hari Krishna Agencies
115) Jaya Durga Bhavani Marketing
116) Karthikeya Industries
117) K.K. Appliances
118) K.K. Distributors
119) Lakshmi Sainadh Enterprises
120) Mahaveer Electronics
121) Murthi Agencies
122) Matrix Agencies
123) Nagendra Agencies
124) N. Sakthi Electronics
125) Oneness Enterprises
126) Pro Audio Vision
127) Rajendra Light House
128) Ramabhaktha Agencies
129) R.R Commader Electronics India Pvt. Ltd
130) R.R Enterprises
131) Sai Teja Indo Plast
132) Sakti Distributors
133) Sakti Enterprises
134) Sri Bhargav Enterprises
135) Sri Jaya Agencies
136) Sri Kalpavalli Enterprises
137) Sri Krishna Karthik Enterprises
138) Sri Mattupalli Appliances
139) SRK Associates
140) S.R.R.E. City
141) S.S.B. Enterprises
142) Sunshine Electronics and home Appliances
143) Sun Trading Corporation Pvt.Ltd
144) The Micro frame Computers marketing & Services
145) Vapi Marketing
146) Vasavi Agencies
147) Vijaya Sai Agencies
148) Vinayaka Electronics and home needs New
149) Vision Enterprises
150) V.L.Enterprises
151) V.S.N.Engineering Company
152) The Official Receiver

పై నంబరు ఐపి దావాలో పిటీషనరు ఇందలి రెస్పాండెంట్లు పై ఐపి దాఖలు చేసి సదరు పిటీషనర్‌ను Insolvencyగా డిక్లర్ చేయమని కోరివున్నాడు. సదరు ఐపిలో చూపబడిన రెస్పాండెంట్లు గాక ఇంకా ఇతరులు ఎవరికి అయిన ఐపి దావా విషయం తెలిసి ఏటువంటి ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టువారి ఎదుట ది. 19/08/2025 తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు కానీ, మీ న్యాయవాది ద్వారా గాని హజరు కాబడి మీకు గల ఆక్షేపణలను తెలియపరచుకొన వలెను లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టువారి ఉత్తర్వులతో వాయిదా ది: 19/08/2025

G.L. Narayana
Advocate,
NarasaraoPet

చెవిలో పువ్వుతో ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెలో భాగంగా ఏడోరోజైన శనివారం చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రానికి స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అవార్డు రావడం గర్వకారణమని, మున్సిపల్ కార్మికుల నిరంతర శ్రమ ఫలితంగా ఆ అవార్డు వచ్చిందనే విషయాన్ని గుర్తించాలని కోరారు. కార్మికులు కష్టపడితే మంత్రులు అవార్డు తీసుకుంటున్నారని ఎద్దేవ చేశారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు అందుకుంటూ కార్మికులకు మాత్రం నోటీసు అందజేయడం హేమనీయమైన చర్యని విమర్శించారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే సమ్మె ఉధృతమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు రత్నబాబు, నాగూర్, ఎం.నాగేశ్వరరావు, రమేష్, విజయ్, జి.పవన్ కుమార్, విజయసారథి, జి.శ్రీనివాసరావు, బి.రామారావు, ఎ.శ్రీనివాసరావు, బి.గురవయ్య, వెంకటేశ్వర్లు, కె.గురవయ్య, డి.మార్తమ్మ, కృష్ణవేణి, కొండలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నరసరావుపేటలో 'స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన' ర్యాలీని కలెక్టర్ శనివారం ప్రారంభించి మాట్లాడారు. మానవాళి మనుగడకు ప్లాస్టిక్‌ను నిర్మూలించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడకుండా జ్యూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులు జ్యూట్ బ్యాగులు, వస్త్ర బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలని కోరారు. ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతకై అమూల్యమైన సేవలను అందిస్తున్న స్వచ్ఛతా కార్మికులును కలెక్టర్ సన్మానించారు. స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం' పై అవగాహన కల్పించే దిశగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు, అధికారులు పాల్గొన్నారు.

కొత్తూరులో జూలకంటి గౌతమ్‌రెడ్డి ప్రచారం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : మాచర్ల మండలం కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడు గౌతంరెడ్డి ఆధ్వర్యంలో శనివారం 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేత కళాకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఎం.పెద్ద వెంకటరామిరెడ్డి, ఎం.చిన్న వెంకటరామిరెడ్డి, ఎం.బుల్లిరెడ్డి, డి.శిశుభూషణ్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వి.శివకోటేశ్వరరావు ఉన్నారు.

విద్యుత్ భారాల విషయంలో మోడీ, బాబు, పవన్, జగన్ ఒక్కటే

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి - పెదకూరపాడు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద విధానాలను అవలంబిస్తోందని, అదాని విద్యుత్ ఒప్పందాల విషయంలో మోడీ, చంద్రబాబు, పవన్, జగన్ ఒకటేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెట్టడమే వీరి లక్ష్యంగా ఉందని విమర్శించారు. సత్తెనపల్లిలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ పార్టీ పల్నాడు జిల్లా విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ అధ్యక్షతన శనివారం జరిగింది. బాబూరావు మాట్లాడుతూ కూటమి ఏడాది పాలన తప్పటడుగులతో సాగిందని, సూపర్-6 హామీల అమలులో విఫలమైందని అన్నారు. అధికార ప్రతిపక్షాలు అనవసర విషయాలపై రాద్ధాంతం చేస్తూ ప్రజా

మాట్లాడుతున్న సిహెచ్ బాబూరావు

సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేసే విద్యుత్ స్మార్ట్ మీటర్ల విషయంలో టిడిపి, వైసిపి దొంగ నాటకాలు ఆడుతున్నాయని, విద్యుత్ మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రజల ధనాన్ని లూటీ చేయడానికి మార్గం చేస్తున్నాయని విమర్శించారు. జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందం రూ.1750 కోట్ల కుంభకోణం అమెరికాలో సైతం చర్చ జరిగినా కూటమి ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. సిపిఎం పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, స్కిల్డ్ కార్మికులకు రూ.26 వేలు, సెమీస్కిల్డ్ కార్మికులకు రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులకు నీటి విడుదల విధానాన్ని వెంటనే ప్రకటించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఉచితంగా విత్తనాలు అందించాలని, పంటలు వేసి నష్టపోయిన రైతులు కూడా పరిహారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు, నాయకులు డి.విమల, పి.మహేష్ పాల్గొన్నారు.

ప్రతిఎకరాకూ నీరు.. పండ్ల తోటలేయండి

సాగునీటి సలహా మండలి సమావేశంలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాలను బలోపేతం చేసిందని చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు అన్నారు. మరో 15 రోజుల్లో నాగార్జున సాగర్ సైతం నిండే దశకు చేరుకున్న దశలో ఆగస్టు మొదటి వారం నుంచి సాగు నీరు విడుదల చేయాలని సాగునీటి సలహా మండలి సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. శనివారం మధ్యాహ్నం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధ్యక్షతన సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించారు. జీవి ఆంజనేయులు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, యరపతినేని శ్రీనివాసరావు, జీడీసీసీ బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడికాల్వ ఆయకట్టు చైర్ పర్సన్ పులికూరి కాంతారావు, డీఆర్వో మురళి

సమావేశంలో మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

పాల్గొన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సమావేశం అనంతరం మీడియాతో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రూ.334 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టుల మరమ్మతులు, అన్ని మేజర్, మైనర్ కాల్వల్లో పూడిక తీత పనులు చేపట్టినట్లు చెప్పారు. అధిక ఆదాయం అందించే పండ్ల తోటల సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకోవాలని కోరారు.

బాల్య వివాహాల్లో పల్నాడు ప్రథమం

ప్రజాశక్తి-ఈపూరు : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి ఈదర రాధిక అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఎంపిడిఒ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరు కావాలని, బయోమెట్రిక్ హాజరుతో జీతాల చెల్లింపులు ఉంటాయని చెప్పారు. తహశీల్దార్ ఎ.నళిని మాట్లాడుతూ ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలాల మంజూరుకు ఈ నెలాఖరు వరకు అవకాశం ఉందన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కొచ్చర్ల గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రీ సర్వే పూర్తి చేసామన్నారు. పంచాయతీ రాజ్ ఏఈ హరినాథ్ మాట్లాడుతూ 31 పనులకు సంబంధించి రూ.3.2 కోట్లు మంజూరు కాగా వాటిలో 26 పనులు పూర్తి చేశామన్నారు. పొలం బాటల అభివృద్ధికి రూ.1.40 కోట్లు ప్రతిపాదనలు పంపగా రూ.45 లక్షలు మంజూరయ్యాయన్నారు. మండల వ్యవసాయాధికారి ఆర్.రామారావు మాట్లాడుతూ కౌలు రైతు కార్డులు పొందినవారు అన్నదాత సుఖీభవకు అర్హులన్నారు. ముప్పాళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు షేక్ షమీమా మాట్లాడుతూ యుక్త వయసులో గర్భం దాల్చిన వారిలో పల్నాడు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని, బాల్యవివాహాలే అందుకు ప్రధాన కారణం అన్నారు. బాలవివాహాలు అరికట్టడం అందరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోలి భాగ్యలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో నాగేండ్ల రత్నం, ఏపీవో పుష్పరాజ్, ఏపీఎం డి.పోలయ్య, ఆర్‌డబ్ల్యూఎస్, గృహ నిర్మాణ శాఖ ఎఇలు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలను ధిక్కరించి షెడ్ల కూల్చివేత

మున్సిపల్ కమిషనర్ దౌర్జన్యంపై పోలీసులకు బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణములోని కారంపూడి రోడ్డు పద్మప్రియ లాడ్జి ఎదురుగా నిర్మాణ దశలో నిలిచిపోయిన షాపింగ్ కాంప్లెక్స్ వద్ద గత చిరు వ్యాపారులు షాపులు నిర్మాణం కోసం రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకోగా శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తొలగింపజేశారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు తాము షాపులు నిర్మాణం చేసుకుంటున్నామని చిరు వ్యాపారులు చెపుతున్నా పట్టించుకోలేదు. గత 30ఏళ్లగా తామంతా చిన్నచిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని, మూడేళ్ల క్రితం కాంప్లెక్స్ నిర్మాణం కోసం మునిసిపల్ అధికారులు తమ షాపులను తొలగించే క్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసిన తర్వాత అందరికీ షాపులు కేటాయిస్తామని హామీనిచ్చారని గుర్తు చేశారు. అయితే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోర్టు వివాదాల మధ్య నిలిచిపోవడంతో తమ జీవనం కష్టతరమైందని వాపోయారు. న్యాయం కోసం మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో తాము హైకోర్టుని ఆశ్రయించగా ప్రస్తుతం తాము కొనసాగిన పాత స్థానంలో వ్యాపారం చేసుకోవచ్చని ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఈ విషయాన్నే మున్సిపల్ కమిషనర్‌కు చెబుతున్నా వినకుండా నిర్మాణాలను దౌర్జన్యంగా తొలగించారని, సామగ్రిని ట్రాక్టర్లలో తరలించారని చిరు వ్యాపారులు వాపోతున్నారు. కుండల విక్రేతలకు చెందిన కుండలు, ప్రమిదలు, మట్టి గృహోపకరణాలు ఇష్టానుసారంగా తొలగించడంతో రూ.రెండు లక్షల వరకు నష్టపోయాడు.

సమాచారం తెలుసుకున్న సిపిఎం నాయకులు కె.హనుమంత్‌రెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు, కంతేటి శివరామకృష్ణ, చేకూరి సురేష్ రాజా, చలంపల్లి శ్రీను తదితరులు ఘటనా స్థలికి చేరుకున్నారు. మునిసిపల్

కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడే ప్రయత్నం చేయగా ఆయన స్పందించలేదు. టిడిపి కౌన్సిలర్ పత్తి పూర్ణ అక్కడకు చేరుకొని కోర్టు ఉత్తర్వులను అతిక్రమించడాన్ని ఖండించారు. మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడిన దౌర్జన్యంపై ప్రశ్నించినట్లు బాధితులు తెలిపారు. కౌన్సిలర్ పత్తి పూర్ణ కూడా గతంలో షాపింగ్ కాంప్లెక్స్ ముందు షాపు ఉందని వారు తెలిపారు. మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ దౌర్జన్యంతో పూర్తిగా నష్టపోయిన రాజారపు మునివెంకటేశ్వర్లు, భార్య రామ సుబ్బులు వినుకొండ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితులు చాంద్‌బాషా, షేక్ మహబూబ్ సుభాని, షేక్ మస్తాన్‌వలి, రుస్తుంవలి, శివన్నారాయణ, సుధాకర్, బ్రహ్మారెడ్డి, షేక్ జానీబాష, పుహే ఖాదర్, ఎల్.సుబ్బారెడ్డి, వై.సుబ్బారెడ్డిలలో అందరి తరపున చాంద్‌బాషా, సుభాని, మస్తాన్‌వలి ఫిర్యాదు చేశారు.

పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

విద్యుత్ భారాలు తగ్గించాలి - ప్రజా సంఘాల సమావేశం పిలుపు

ప్రజాశక్తి, పెదనందిపాడు

ప్రజల మీద విద్యుత్ చార్జీల పెంపు భారాన్ని ఉపసంహరించుకోవాలని, పెదనందిపాడు లో పొగాకు కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల సమావేశం రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం , కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదేశంతో విద్యుత్ రంగ ప్రైవేటీకరణ లో భాగంగా ఆదాని కంపెనీకి స్మార్ట్ మీటర్ల బిగింపు అనుమతించిందని, స్మార్ట్ మీటర్ల బిగింపు వలన విద్యుత్ వినియోగదారులందరి మీద తీవ్రమైన భారం పడబోతుందని తెలిపారు. స్మార్ట్ మీటర్ల బిగింపుకు సింగిల్ ఫేస్ కు 9,000, త్రీఫేస్ కు 18,000 రూపాయలను వినియోగదారుల వద్ద ప్రతినెల వసూలు చేస్తారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం ఆపాలని, బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని, ట్రూ అప్ చార్జీలు-ఇందనపు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, విద్యుత్ సుంకాన్ని తగ్గించాలని, ఆదానీ కంపెనీతో జరిగిన సెకీ ఒప్పందాలను రద్దు చేయాలని, కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ప్రమాదమైన విద్యుత్ సంస్కరణ లను నిలిపివేయాలని తీర్మానాలు చేసినట్లు తెలిపారు. వీటి మీద ప్రచార, ఆందోళన కార్యక్రమాలను దశలవారీగా నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా నల్లబర్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని పెదనందిపాడు లో వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసిన చోట్ల కొనుగోలు మందంగా జరుగుతుందని వేగంగా కొనాలని కోరారు. నిబంధనల పేరుతో పొగాకు వెనక్కి పంపించకుండా మొత్తం కొనాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంతో కాలం నుండి గుంటూరు ఛానల్ పొడిగింపునకు, నల్లమడ వాగు ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, అధికార, ప్రతిపక్ష నాయకులు హామీలు ఇచ్చా రని తెలిపారు. కానీ ఇంతవరకు ఆచరణలోకి రాలేదన్నారు. వెంటనే గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ వాగు ఆధునికరణ పనులు పూర్తి చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్ మొదలైందని రైతు సేవా కేంద్రాలలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, నాయకులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, అన్నల దాసు ఆశీర్వాదం, మహిళా సంఘం నాయకులు షేక్ షమీ, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి

కమిషనర్ హామీతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి మంగళగిరి

పట్నంలోని నాలుగో వార్డ్ లోని ఎస్టీ కాలనీ లో ఎన్నో సంవత్సరాలగా కొండ ప్రాంతంలో ఇల్లు వేసుకుని నివాసముకున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ కార్యాలయాన్ని ముట్టడించారు. 150 మంది ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నారని వారందరికీ ఇళ్ల పట్టాలు రాయకుండా కేవలం 40 మంది మాత్రమే రాయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వి వి జవహర్లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు వేసుకుని నివాసముంటున్న వారికి పట్టాలు రాయకుండా టిడిపి నాయకులు వివక్షత చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఎస్టీ పేద ప్రజలకు రాయకుండా ఇలా చేయడం ఏమిటని ప్రశ్నించారు. అనేక సంవత్సరాలు దేవాదాయ శాఖ, ఫారెస్ట్ అధికారులు బెదిరించినప్పటికీ సిపిఎం ఆందోళన ఫలితంగా అక్కడ నివాసం ఉంటున్నారని అన్నారు. డి ఫారెస్ట్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇవ్వకపోతే ఇచ్చేంతవరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీంతో కార్పొరేషన్ కమిషనర్ ఎస్ ఆలిం భాషకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు పెట్టుకుంటే విచారించి ఇస్తామని చెప్పారు. దీంతో ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని ప్యారీ కంపెనీ గ్రౌండ్లో నివాసం ఉంటున్న పేదల్లో పేదలైన వారికి ప్రభుత్వం అధికారులు న్యాయం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మేక అమరారెడ్డి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 50 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వీరిని ప్రస్తుత స్థల యజమాని ఖాళీ చేయాలని ఆదేశించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్యారి కంపెనీ ముందున్న స్థలంలో వీరిని అది రైల్వే స్థలమని రైల్వే అధికారులు 2009లో వీరి అక్కడి నుంచి ఖాళీ చేయించిన సంఘటన గుర్తు చేశారు. ఆనాటి నుండి ప్రస్తుతం ఈ రోడ్డున స్థలంలో చిన్నపాటి గుడారాలు వేసుకొని విష సర్పాల మధ్య జీవనం సాగిస్తున్నార నీ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలము ఇస్తామని వాగ్దానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదల్లో పేదలైన ప్యారి కంపెనీ గ్రౌండ్ లో నివాసం ఉంటున్న ఉంటున్న రెండు సెంట్లు స్థలం ఇవ్వటంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ రూ 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, మోదుగుల శ్రీనివాసరెడ్డి, వై బర్నబాస్, డివి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ః

ప్రజాశక్తి - పెదకాకాని

దశాబ్దాలుగా ప్రభుత్వ భూములలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సుందరయ్య కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ దశాబ్దాలుగా పెదకాకాని మండల పరిధిలోని సుందరయ్య కాలనీ స్వర్ణపురి కాలనీ,ఎస్టీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ,వడ్డెర కాలనీ వాసులు ప్రభుత్వ స్థలాలలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని వారికి ఇంటి పట్టాలు ఇవ్వలేదన్నారు. .శివారు కాలనీలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, తక్షణమే శివారు కాలనీలో త్రాగునీరు,డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుక్కల చిన్న రాఘవయ్య, బురదగుంట సాంబయ్య సుందరయ్య కాలనీవాసులు జెట్టి రాజలక్ష్మి, ఏ.నాగేశ్వరావు,ఎస్.కె మస్తానమ్మ, ఎస్.వెంకటరావు, ఎస్.రజిని, వై విజయ, షేక్ రహంతుల్లా, షేక్ మున్ని పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే ఐక్య ఉద్యమం

ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జి.ఓ 36 ప్రకారం వేతనాలు పెంచేవరకూ కలిసి వచ్చే మున్సిపల్ కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె కొనసాగిస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జీతాల పెంపు, సమ్మె కాలపు ఒప్పందాలకు జి.ఓలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని గత 7 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె జరుగుతుంది. దీనిలో భాగంగా గుంటూరు హెడ్ వాటర్ వర్క్స్ తక్కెళ్ళపాడు వద్ద మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరానికి వచ్చిన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వేతనాలు అతి తక్కువ పెంచి చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. అన్ని మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చిస్తున్నామని, కలిసి వచ్చే అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయాలనుకుంటున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిఒ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు హక్కులు అడుగుతుంటే ప్రభుత్వాలు అణచివేసే ప్రయత్నం చేస్తాయని, ఆ ఒత్తిళ్ళను తట్టుకొని సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ విభాగం నగర కో-కన్వీనర్ లలితకుమారి, పాశం పూర్ణచంద్రరావు, బాషా, గాలి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, సురేష్, పవన్, ఆర్ముగం, మురుగన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : తాడేపల్లి లో మున్సిపల్ కార్మికులు శనివారం సమ్మె సందర్భంగా భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సిఐటియు కార్యాలయంలో వేముల దుర్గారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వర పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులువేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, వెంకట రెడ్డి, పాల్గొన్నారు. మహిళా సంఘం నాయకులు డి శ్రీనివాస్ కుమారి మున్సిపల్ కార్మికుల సమ్మె పోరాటానికి మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 7వ రోజుకు చేరింది. మండలంలోని ఎర్రబాలెంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఎంటిఎంసి రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎం రవి మాట్లాడారు.

ప్రజాశక్తి తెనాలి: సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న మున్సపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు శనివారం సిఐటియు జిల్లా కార్యదర్శి కె బాబు ప్రసాద్, డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి శిబిరాన్ని సందర్శించారు.

స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి

సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సామాన్యునిపై విద్యుత్ బారాలు మోపే స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లోకేష్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు పేర్కొన్నారు. శనివారం మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయంలె వామపక్షాల ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు అధ్యక్షత న జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడారు. ఇళ్లకు విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే అడ్డుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏనాడు లేని విధంగా అధిక కరెంటు వాడే సమయం రాత్రి ఆరు గంటల నుండి 10 గంటల వరకు అధిక రేట్లు వసూలు చేస్తారని అంటే పగలు ఒక రేటు రాత్రి ఒక రేటు చలికాలం ఒక రేటు వేసవికాలం మరొక రేటు ఉంటుందని ఎప్పుడు పడితే అప్పుడు రేట్లు పెంచవచ్చని వారి వద్ద ఉండే మన డబ్బులు నుండి మినహాయించుకుంటారని తెలిపారు. ఆనాడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని చెప్పిన తెలుగుదేశం నేతలే నేడు మీటర్ల బిగించాలని ఆదేశాలు ఇవ్వటం మోసపూరితమని విమర్శించారు. విద్యుత్ దోపిడీలో బిజెపి, టిడిపి, జనసేన, వైసిపి అందరిదీ ఒకే దారి అని బడా కంపెనీలకు దోచి పెట్టడం పాలకుల జేబులు నింపుకోవడం వినియోగదారులను దండుకోవటంలో వీరందరూ దోషులేని తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి ఉద్దంటి దుర్గారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య లు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భీమిరెడ్డి కోటేశ్వరి, తమ్మ ప్రసాద్ రెడ్డి, గండికోట బాబు వరప్రసాద్, సీతారామాంజనేయులు, గడ్డం అజయ్, మేడా శివయ్య, పాలేటి అప్పారావు, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కటారి జేసుదాస్, జాలాది విజయేందర్ రావు, నవీన్, తాడిబోయిన నరేంద్రపాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

తుమ్మపూడిగ్రామంలో ముస్లిమ్స్ ఏరియాలో ఆదాని స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని, వ్యతిరేకిస్తూ ఈరోజు తుమ్మపూడి లో ప్రచారం చేయటం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ పేదలు ఇప్పటికే పెంచిన,విద్యుత్ చార్జీలతో ఇబ్బంది పడుతున్నారని, స్మార్ట్ మీటర్లు బిగిస్తే పేదలపై మరింత భారం పడటమే కాక మీటర్ ఖరీదు పెరిగిన యూనిట్ల చార్జీలు మరింతగా పడతాయని చెప్పారు.విద్యుత్ సంస్థలను అదానికి,అప్పగించి ప్రయత్నం జరుగుతుందని పేదలని విద్యుత్ వినియోగం నుండి దూరం చేయటం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలనీ,చెప్పారు ఇప్పటికే సర్దుబాటు చార్జీలు పేరుతో ఇంధన కస్టమర్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. చేయటానికి పనులు లేక కుటుంబాలు గడవక నానా అవస్థలు పడుతుంటే ఇంకా మాపై భారాలు వేస్తున్నారని పేదలు తమ ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు మీటర్లు బిగించడానికి వస్తే మేము అడ్డుకుంటామని చెప్పారని అన్నారు. బి.చిరంజీవి వి. విజయ మాబాబీ, రహీమున్నీసా గౌస్యాబీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

మద్యం కేసులో తిమింగలానికి త్వరలోనే శిక్ష

సుపరిపాలనలో తొలిఅడుగులో చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

మద్యం కేసులో ప్రస్తుతం సిట్ విచారణలో భాగంగా జరుగుతున్న అరెస్టులన్నీ చిన్నచిన్న చేపలవే అని, అసలు తిమిం గలాన్ని త్వరలోనే ఆధారాలతో సహా ప్రజల ముందు నిలబెడతామన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. లిక్కర్ మాఫియాతో దోపిడీ చేసిన డబ్బుల్ని ఆఫ్రికా దేశాల్లో మైనింగ్ కార్యకలాపాల్లో పెట్టు బడులు పెట్టారని అవన్నీ నిరూపించడానికి సిద్ధంగా ఉన్నా మని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. స్థానికంగా పలు వురి ఇళ్లకు వెళ్లి ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ, అభివద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగానే మద్యం కేసుపై స్పందించారు చీఫ్‌విప్ జీవీ. మద్యనిషేధం చేస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజల్ని తడిగుడ్డతో ప్రజల గొంతులు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామనీ, జీవీ మహిళ లపై దాడులు, అత్యాచారాలు, గూండాయిజం, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపా మన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

అర్హులందరికి సంక్షేమ పథకాలను అందించేందుకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు వివరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై తొలి అడుగు పేరిట ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి సలహాలు తీసుకుంటున్నట్లు దుర్గారావు తెలిపారు. టౌన్ పరిధిలో శనివారం 9వ వార్డులో తొలి అడు గు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కెనెడి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్

అంకిత భావం న్యాయవాదికి ఆదర్శం

న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

అంకిత భావంతో పనిచేసే న్యాయవాదులు ఇతరులకు ఆదర్శంగా ఉంటారని మాచర్ల కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస కళ్యాణ్ అన్నారు. స్థానిక బార్ అసోసియేషన్ హాల్‌లో ఇటీవల మృతి చెందిన సీనియర్ న్యాయవాది కె కెనడి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సీనియర్ న్యాయవాది గట్ల సత్య నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హజరైన న్యాయ మూర్తి శ్రీనివాసకళ్యాణ్ మాట్లాడుతూ సీనియర్ న్యాయ వాదిగా కెనడి అందించిన సేవలు అభినందనీయమన్నారు. బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులుగా పని చేసి చనిపోయిన వారి చిత్రపటాలను ఏర్పాటు చేసుకోవటం మంచి సంప్రాదాయమని అన్నారు. సీనియర్ న్యాయవాదులు కేళం శ్రీనివాసరావు, జల్లానాగేశ్వరరావు, రమేష్‌బాబు, జూపల్లి శ్రీనివాసరావు, గౌస్‌బాషా, జి వెంకటేశ్వరరావు, గాలిబ్ సాహెబ్, ఆవుల ఉదయ కుమార్‌రెడ్డి, గంగుల శ్రీనివాసరావు, కుర్రి సాయిమార్కోండా రెడ్డి, కుటుంబ సభ్యులు చరణ్, చైతన్య, కోర్టు సిబ్బంది జగ్గారావు, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం సాధ్యమేనా..?..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణ, మండల,నియోజ వర్గంలో టిఫిన్ బండ్లు, టీకొట్ల వద్ద, పార్సిల్ పాకింగ్‌కు ఈ సింగిల్ యుజ్ కవర్లు ఉపయోగిస్తున్నారు. అరటి ఆకులను పూర్తిగా మరచారు. అంతెందుకు రెండు అరటి కాయలు కొన్నా నిషేధిత ప్లాస్టిక్ కవర్లో పెట్టి ఇస్తున్నారు. మున్సిపాలిటి ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చే లక్ష్యంతో సింగిల్ యూజ్ ప్లాస్టి క్ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు గతంలో కమిషనర్ పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిం చేందుకు విస్తృత ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు, క్యారీ బ్యాగులు పై పూర్తి నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్మినా, కొన్నా క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నిషేధం మున్సి పాలిటీ, మండల స్థాయిలో పటిష్టంగా అమలు చేయ నున్నట్లు పేర్కొన్నారు. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్‌ని, తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వినియో గాన్ని 2021 సెప్టెంబర్ 30 నుంచి, 120 మైక్రాన్ల మందం కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్‌ని 2022 డిసెంబర్ 31 నుంచి

నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. అప్పట్లో పట్టణంలోని దుకాణాలపై దాడులు చేసి క్యారీబ్యాగులు, ప్లాస్టిక్ కప్పులను అరకొరగా స్వాధీనం చేసు కోవడం, జరిమానాలు విధించడం తప్ప సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మనుగడలో లేకుండా చేసి ప్రత్యామ్నా యంగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులను అందుబాటులోకి తెచ్చే చర్యలు లేకుండాపోయాయి. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల ఉత్పత్తి లేకుండా చేస్తే వాడకం తగ్గిపోతుంది. పైస్థాయిలో తయారు చేసుకోవడానికి, షాపులలో అమ్ముకోవ డానికి లైసెన్సలు ఇచ్చేసి వాడకాన్ని, పర్యావరణాన్ని పెద్ద భూతంగా చేసి ప్లాస్టిని నివారించే కార్యక్రమాలు చేపట్టడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్లాస్టిక్ ఉత్పత్తిని అడ్డుకుంటే వాడకం ఉండదు. కానీ పారిశ్రామికవేత్తల నుంచి వచ్చే ఒత్తిడి వల్ల ప్రభుత్వం అలా చేయదు. పన్నుల ద్వారా వచ్చే రాబడికి నష్టం కనుక.. అందువల్ల ఏ ప్రభుత్వం కూడా పర్యావరణానికి హానికరంగా ఉండే ఉత్పత్తి నిలిపివేయకుండా ప్లాస్టిక్ వాడకూడదని మాత్రమే చెబుతూ వాటిని అమ్మే చిన్న, పెద్ద, బడ్డీ, ఇతర కొట్లు, చిరుతిళ్ళు అమ్ముకునే వారిపై, దుకాణల వారిపై జరిమానాలు వేయడం చేస్తున్నారు. థర్మాకోల్, ఫ్లెక్సీల కార ణంగా కూడా పర్యా వరణానికి హాని జరుగుతోంది. గతంలో ఈ ఫ్లెక్సీల నిషేధం కూడా తెచ్చారు. గానీ అమలు కు నోచుకోలేదు. పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం అంత సులభం కాదు. ఎందుకంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లకు సంబంధించి నిత్యం రూ. వేలల్లో వ్యాపారం జరుగుతోంది. ఎక్కువగా చిరు వ్యాపారస్తులు తిను బండారాలు తయారు చేసేవారు కూరగాయలు, కూరలు పెరుగు అమ్మేవారు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అసలు ప్రజలు ఇంటి నుంచి క్యారీ బ్యాగ్ తీసుకుని వెళ్లాలన్న సంగతే మరచిపోయారు. ఈ పరిస్థితుల్లో దీని నివారణకు విస్తృతంగా ప్రజల్లో అవగాహన తేవాలి. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే ముప్పు గురించి, ప్రజలు చేతి సంచితో మార్కెట్‌కి వెళ్ళేలా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు వాటిని సేకరించి రీసైకిల్ చేసే చర్యలు స్థానిక సంస్థల్లో చేపట్టాలి. ప్లాస్టిక్ రహిత వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి గుడ్డ సంచులు పేపరు బ్యాగులు, జనపనారతో రూపొందించిన సంచులను తక్కువ ధరలో అందుబాటులోకి తేవాలి.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై అవగాహన

పల్నాడులో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఆఫీస్ (గుంటూరు) ఆధ్వర్యంలో శనివారం నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై అవగాహన సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఆఫీస్ పొల్యూషన్ డిపార్ట్మెంట్ ఎనలిస్ట్ ఎడ్లపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం ప్లాస్టిక్ వాడకం వలన మానవ జీవన విధానానికి పెను ప్రమాదం ఉందని వివరించారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ప్రిన్సిపాల్ నాతాని మాట్లాడారు. విద్యార్థిచే కాలుష్య నియంత్రణ బాధ్యతగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ డి. యోగేశ్వర రావు, ఏ. బాల కోటేశ్వరావు, జె. మల్లారెడ్డి, ఎం. తిరుపతి రావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కేసానుపల్లి గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనపై కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వర రావు తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణం, సముద్ర జీవులు, మానవ ఆరోగ్యం ఆర్థిక వ్యవస్థపై తీవ్ర పరిణామాలను కలిగిస్తుందని భూగర్భ జలాలు తగ్గుతాయని గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్. కరీం మోహిద్దీన్, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, కేసానుపల్లి పంచాయితి సెక్రటరి కె. భార్గవ శ్యాం, ఎన్ఎస్ఎస్ యూని ట్ ప్రోగ్రాం ఆఫీసర్ హరిదాసుల గంగాధర రావు, ఎన్ఎస్ ఎస్ వాలంటీర్స్, కేసానుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రాకార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసులు ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ గురించి ప్రజలకు తెలియజేశారు. ప్లాస్టిక్ నిర్మూలన వాటి ప్రత్యా మ్నాయాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛాంధ్రా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై కె శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రమైన వెల్దుర్తిలో మండల పరి షత్ అభివద్ధి సిబ్బంది ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ప్రసాద్ రావు హాజరయ్యారు. ప్లాస్టిక్ భూతాన్ని నివారించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పలు శాఖల అధికారులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్ నుండి మండల కేంద్రమైన పురవీధులలో కొనసాగింది. కార్యక్రమంలో తాసిల్దార్ రాజా నాయక్ ఎస్ఐ సమంధర్వలి వీఆర్వోలు శ్రీను తుకారాం ఎలమంద కోటేశ్వరరావు యువోపిఆర్డి మకట్లాల్ నాయక్ పంచాయతీ కార్యదర్శులు చంద్రయ్య మాచర్లయ్య ప్రసాదు ఏపీవో రేఖా జ్యోతి మండల పరిషత్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు పూర్తిగా తగ్గించి నిషేధించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. 'నూజెండ్లలో ఎండిఓ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్పు జీవి ఆంజనేయులు పాల్గొ న్నారు. ప్లాస్టిక్‌కు బదులుగా జ్యూట్ కవర్లు, గుడ్డ సంచులు వాడాలని సూచించారు. పర్యావరణానికి, మానవాళికి పెను ప్రమాదమైన ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు వెంటనే నిషేధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దస్తగిరి సూచనలతో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో జులై నెల 3వ శనివారం ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలికి పర్యావరణాన్ని కాపాడుదాం అనే అంశంతో శనివారం ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్లాస్టిక్ నిర్మూలన గురించి ర్యాలీ నిర్వహించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మా యిల్, మున్సిపాలిటీ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు , విద్యార్థినీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పర్యావరణానికి పెను ముప్పుగా మారిన ప్లాస్టిక్ భూతాన్ని కలిసి కట్టుగా తరిమి కొడదామని మాచర్ల మం డల కొప్పునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఐ.వి. నాగమణి పిలుపునిచ్చారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ప్లాస్టిక్ వాడకం వల్ల భూ కాలుష్యం, నీటి కాలుష్యం, గాలి కాలుష్యం, జీవ వైవిధ్యం గురించి వివరిం చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అప్పారావు, శ్రీనివాసరావు, బోస్, పెదయాసపు, రామమోహన్, నారా యణ, గ్రామ ఏఎంఓ శోభా రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం సందర్భంగా నాదెండ్ల మండల తహశీల్దారు వారి కార్యాలయ ఆవరణలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు సహా గ్రామ ప్రజలతో కలిసి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా తహశీల్దారు యస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రపై అవగాహన కల్పించి ప్లాస్టిక్ కాలుష్యాన్ని రూపుమాపాలని కోరారు. ప్లాస్టిక్ మనిషి ద్వారా ఇతర జీవుల జీవన చక్రంలో చొరబడిందని, జీవి కణాల్లోనూ, పారే నీటిలోనూ ప్లాస్టిక్ ఆనవాళ్లు కనబడు తున్నాయని, దీని వల్ల ప్రజలు త్వరగా అనారోగ్యం పాలవు తున్నారని పేర్కొన్నారు. అందరూ రోజూవారీ జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా వదలే యాలని కోరారు. కార్యాక్రమంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

గుండాల సురేష్ బాబుకు అభినందన సభ

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన గుం డాల సురేష్‌బాబుకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్‌లోని షాదిఖానాలో అభినందనసభ నిర్వహించారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియ మితులైన సురేష్‌బాబుని అభినందించారు. సురేష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చొరవతో తనకి పదవి దక్కిందంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సురేష్‌బాబు నియామకం సామాజిక న్యాయానికి, న్యాయ వ్యవస్థలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల వర్గాల ప్రాతినిధ్యానికి ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల సంఘాల నాయకులు, ప్రజాప్రతి నిధులు, పలువురు ప్రముఖులు పాల్గొని గుండాల సురేష్‌బాబుకు తెలిపారు. నాయకులు రాయల శ్రీనివాసరావు, వడ్లమూడి వెంకట కిషోర్, నరసరావుపేట, రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్లు పూనాటి శ్రీనివాసరావు, మొండితోక రాణి రామారావు, బాలు, కొట్టా కిరణ్ కుమార్, మిస్టర్ గ్రాండ్ సుబ్బారావు, కొల్లి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

టిడిపి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెంలో ఎస్టీ కాలనీ చెందిన వాసైనా పొన్నూరు బసవాయమ్మ అనారోగ్యంతో మరణించింది. ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నాయ కులు రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. తెలుగు దేశం పార్టీ కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామరెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు బద్దూరి వీరారెడ్డి, యాదగిరి సంజీవులు, మన్యం వెంకటేశ్వర్లు, పొన్నూరు పోతురాజు, రావూరి సుబ్బారావు, పాస్టర్ జయరాజు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నిర్వహిస్తున్న ర్యాలీ

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

ప్రజాశక్తి - దుగ్గిరాల

పర్యావరణ కాలుష్యం ముప్పు నుండి విముక్తి పొంద టానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని స్థానిక ఎంపీడీవో పి శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్లాస్టిక్ కాలుష్యం అంతం అనే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రం దుగ్గిరాలలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పిం చారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నిలిపి వేయాలనే మార్పు అందరిలో మొదలు కావాలని కోరారు. సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్, స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ సభ్యులు గద్దె శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడారు. ఏపిఎం జి సురేష్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, దేవరపల్లి చంటి, స్థానికులు బాణావత్ వెంకటేశ్వర నాయక్, జోగేంద్ర, ఎంఈఓ కె.శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శి కె. వివేకానంద పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ మంగళగిరి... కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎంటిఎంసి కమిషనర్ అలీమ్ బాషా ప్లాస్టిక్ వినియోగంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగరంలోని పాఠశాలల విద్యార్థిను లతో మానవహారం ఏర్పాటు చేసి పిల్లలతో ప్రతిజ్ఞ చేయిం చారు. ఎంటి ఎంసి కమిషనర్ అలీమ్‌బాషా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంటిఎంసి ఎడిషనల్ కమిషనర్ శకుంతల, బిజెపి నాయకులు పంచుమర్తి ప్రసాద్, టిడిపి నాయకులు గుత్తికొండ ధనుంజయ్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ టిడిపి వార్డు అధ్యక్షులు నల్లగొర్ల శివరామ కృష్ణ ,మున్సిపల్ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

మంగళగిరి పట్టణంలోని శ్రీ నలంద ఒకేషనల్ జూని యర్ కళాశాల ఆధ్వర్యంలో నలంద ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. గౌతమ్‌బుద్ధ రోడ్‌లోని కళాశాల నుండి ర్యాలీ ప్రారంభమై మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు కొన సాగింది. కమిషనర్ ఎస్ అలింబాషా, అడిషనల్ కమిషనర్ కే.శకుంతల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలని కోరారు. కళాశాల డైరెక్టర్ వివి ప్రసాద్, ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల కు అవగాహన కల్పిస్తూ మండల కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో శివ సుబ్ర హ్మణ్యం ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొ న్నారు. తహశీల్దార్ జె ప్రసాద్ రావు,ఎంపీడీవో శివ సుబ్ర హ్మణ్యం, ఎంఇవో షేక్ సుభాని, ఏపివో కిరణ్మయి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, విఆర్ఏలు విద్యార్థులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - తెనాలి

పర్యావరణ పరిరక్షణకు పెను సవాలుగా మారిన ప్లాస్టిక్‌ను తరిమికొట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడి బోయిన రాధిక అన్నారు.పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'అంతు లేని కాలుష్యం' పేరిట ర్యాలీ నిర్వ హించారు. ర్యాలీని చైర్‌పర్సన్ ప్రారంభించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి బయలుదేరిన ర్యాలీ మెయిన్ రోడ్డు, గాంధీచౌక్, బోస్‌రోడ్ మీదుగా చిట్టా ఆంజనేయ స్వామి గుడి వరకు కొనసాగింది. చైర్పర్సన్, కమిషనర్ వి.లక్ష్మీపతిరావు మాట్లాడారు. కౌన్సిలర్లు గుంటూరు కోటేశ్వరరావు, జై జైపాల్, ఎంహెచ్ఓ డాక్టర్ ఏసుబాబు, డిఈ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సహాయ మలేరియా అధికారి కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధానికి సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. రూరల్ సబ్ యూనిట్ అధికారులు వంగల పున్నారెడ్డి, ఉమాకాంత్, జి రవికుమార్, ఎ. బాలచంద్రమౌళి, డి శ్రీనివాసరావు, మల్లే శ్వరరావు, తిరువీధుల శివరామప్రసాద్, సయ్యద్ కరీ ముల్లా, ఎ వేణుగోపాలరావు, షేక్ నవీద్, షేక్ రషీద్, ఎస్ శరత్‌బాబు, ఎం రత్నాకరరావు, ఆలీ పాల్గొన్నారు.

మంగళగిరి నలంద ఒకేషనల్ జూనియర్ కళాశాల ర్యాలీ

ప్రజాశక్తి - చేబ్రోలు

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మండల వ్యాప్తం గా 13 గ్రామపంచాయతీలలో నిర్వహించారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరిస్తూ గ్రామాల్లో ర్యాలీలు మానవహారాలు నిర్వహించారు. మండల కేంద్రమైన చేబ్రోలులో తహశీల్దార్ కె శ్రీనివాస శర్మ , ఎంపీడీవో టి ఉషారాణి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొని ప్లాస్టిక్ వలన కలిగే పర్యావరణ కాలుష్యం గురించి అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు, మండల కోఆర్డినేటర్ స్వచ్ఛభారత్ మిషన్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ శ్రామికులు డ్వాక్రా మహిళలు అంగన్వాడి వర్కర్లు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నారాకోడూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఏడుకొండలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్దుల్ అజీజ్, ప్రధానోపాధ్యాయులు ఏం ఏడుకొండలు మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది విద్యార్థులు స్కౌట్ మాస్టర్ సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఏం ఏడుకొండలు ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు.

దీక్షల్లో కూర్చున్న ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

229వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు చట్టపరకారం రావలసిన బకాయిల కోసం ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 229 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కూర పాటి స్టీవెన్ ప్రారంభించారు. దీక్షలో రమణ, శారద, హిమాంబి, సారమ్మ, దుర్గాభవానీ కూచున్నారు. స్టీవెన్ మాట్లా డుతూ మంత్రి నారాలోకేష్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. ఎస్ కె సుభాని, పిచ్చియ, గురవయ్య.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రకృతి ప్రమాదాలు సంభవించినపుడు ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ప్రత్తిపాడు తహశీల్దార్ జి.కరుణకుమార్ అన్నారు. శనివారం ఉదయం మండల కేంద్రంలోని భవనం వెంకట రెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కల్పించారు. ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, సంభవించినపుడు ఎలా బయట పడాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. ఆలీషా, వ్యవసాయశాఖ అధికారి సుగుణ బేగం, ఇన్‌స్పెక్టర్

ఆర్టీసీ ఆవరణలో స్వచ్ఛత సేవ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో శనివారం పరిస రాల పరిశుభ్రత చేపట్టారు. డిపో మేనేజర్ ఎ రాజశేఖర్, పలువురు అధికా రులు, గ్యారేజీ సిబ్బంది డిపోలోని పరిసరాలను పరిశుభ్రం చేసి వ్యర్థాలను తొలగించారు. డిపో ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

కొత్తగా 44 పోలింగ్ స్టేషన్లు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజక వర్గంలో 44 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రత్తిపాడు మండల అసిస్టెంట్ ఎలక్షన్ అధికారి జీ.కరుణ కుమార్ తెలిపారు. శనివారం ఆల్ పార్టీ మీటిం గ్ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమి షన్ ఆధారంగా 1200 ఓట్లు దాటిన బూత్‌ని రెండు పోలింగ్ బూతులుగా ఏర్పాటు చేశారన్నారు. గుంటూరు రూరల్ మండలంలో వెస్ట్ పరిధిలో 22 కొత్త పోలింగ్ స్టేషన్లు, ఈస్ట్ పరిధిలో 17 కొత్త పోలింగ్ స్టేషన్లు, వట్టి చెరుకూరు మండలంలో ఒకటి, ప్రత్తిపాడు మండలంలో మూడు, పెదనంది పాడులో ఒక పోలింగ్ స్టేషన్ చొప్పు న నియోజక వర్గం మొత్తం 44 కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ జీ.శివరామ్‌ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ శ్రీనివాస రావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదనందిపాడు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్), గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో), శంకర కంటి ఆసు పత్రి పెదకాకాని, గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈనెల 20న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పెదనందిపాడు ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలలో ఐ క్యాంపు ఏర్పాటు చేసినట్లు కమిటీ కన్వీనర్ కాకుమాను నాగేశ్వరరావు తెలియ జేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. 5 నుండి 15ఏళ్ల లోపు పిల్లలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వ హిస్తా మని తెలిపారు. వైద్యశిబిరానికి వచ్చే వారు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు. భోజన వసతి కల్పించినట్లు తెలిపారు.

అందని పథకాలు

ప్రజాశక్తి- తెనాలిరూరల్

కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను గాల్లోకి వదిలేసి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ ఫలాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించడం సమంజసం కాదని తెనాలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్ ధ్వజమెత్తారు. తెనాలి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రత్యర్థ రాజకీయాలపై మాట్లాడారు. ఇటీవల మంత్రి నాదెండ్ల మనోహర్ జగన్మోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వైయస్సార్సీపి కార్యకర్తలకు అందాల్సిన సంక్షేమ ఫలాలను కూటమి ప్రభుత్వం కావాలని దూరం చేస్తుందని ఆరోపించారు. ఇసుక దోపిడీని సహించం అంటూ స్వయానా ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికల్లో ప్రచురించిన వార్తలపై స్థానిక మంత్రి స్పందించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి శిక్షణకు ఎంపికలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక మారిస్ పేట నల్లమోతు చెంచు రామా నాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 2025-26 ఏడాదికి ఎన్‌సిసి శిక్షణ పొందేందుకు 8, 9 తరగతుల విద్యార్థులకు ఎంపికలు నిర్వహించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షల్లో 85 మంది విద్యార్థులు పాల్గొనగా 55 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వఠాన్ కరీముల్లా తెలిపారు. ఎన్‌సిసిలో చేరడం వల్ల విద్యార్థులకు సమయపాలన, క్రమశిక్షణ, దేశభక్తి, సమాజ సేవ వంటి విలువలు అలవడతాయని అధికారి స్వామి అన్నారు. కార్యక్రమంలో 22వ ఆంధ్ర బెటాలియన్ పిఐ స్టాఫ్ సుబేదార్ రాకేష్ కుమార్, హవాల్దార్ చరణ్, హవాల్దార్ రామన్ ఠాగూర్, మహిళ క్యారెట్ ఇన్‌స్పెక్టర్ నవ్య విద్యార్థుల ఎంపికల్లో పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

ప్రజాశక్తి - తాడికొండ

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అనేక రోగాల నుండి కాపాడుకోవచ్చని గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ సుందరాచారి అన్నారు. శనివారం తాడికొండలోని రీజినల్ హెల్త్ సెంటర్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛతఆంధ్ర కార్య క్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హెల్త్‌సెంటర్ ఆవ రణంలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సీతారాం హెచ్ఓడి కమ్యూనిటీ మెడిసిన్ డాక్టర్ నళినీ దేవి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్, డాక్టర్ శివగోపాల్ వైద్య విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటరెడ్డి

పాలకవర్గాలపై యువతలో చైతన్యం రావాలి

ప్రజాశక్తి - మంగళగిరి

యువకుల్లో చైతన్యాన్ని నిర్వీర్యం చేయడానికి కావల సిన అన్ని విధానాలు పాలకవర్గాలు నేడు అవలంబిస్తు న్నా యని ఎం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటరెడ్డి అన్నారు. భారత ఐక్య యువజన సమైక్య ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు శనివారం మంగళగిరి పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో 'నేటి విద్యార్థి, యువత - సమాజం పట్ల వారి బాధ్యత' అనే అంశం మీద రాష్ట్ర సదస్సు నిర్వహించారు. సదస్సులో వెంకటరెడ్డి, డాక్టర్ టి.బాల వెంకట్రావు యువతను ఉద్దేశిం చి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, ధూమపానానికి వ్యతి రేకంగా యువకుల్లో చైతన్యం కలిగించాలన్నారు. కార్యక్రమా నికి యువైఎఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ కాసాని గణేష్ బాబు అధ్యక్షత వహించారు. సదస్సులో సామాజిక ఉద్యమ నేతలు కే.నవీన్, గుంటూరు జిల్లా ఎంసిపిఐ పార్టీ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, నాయకులు వల్లెపు లక్ష్మీనారాయణ, సాగర్, రాధిక, అరుణ క్రాంతి, ప్రసాద్,రైతుసంఘం నాయ కులు సురేష్, బోరుగడ్డ విజయ్, గుంటూరు జిల్లా యుఎస్ఎఫ్ఐ కార్యదర్శి కూర జాన్‌బాబు, యువజన నాయ కులు కంకిపాటి అనిల్, మణి, యువరాజ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహ హస్తాలు ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి - చేబ్రోలు

స్నేహ హస్తాలు పౌండేషన్ చేయూత, స్నేహహస్తాలు పౌండేషన్ శనివారం మండలంలోని కొత్త రెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగార్థం (స్టేషనరీ) రాయడానికి ఉపయోగించే సామగ్రిని పంపిణీ చేశారు. సంద ర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జె . రవీంద్రబాబు మాట్లాడుతూ రెండేళ్లుగా స్నేహ హస్తాలు ఫౌండేషన్, మా పాఠ శాల విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, డ్రాయింగ్ పుస్తకాలుఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి 2 ఆర్.సుబ్బారావు మాట్లాడుతూ స్నేహహస్తాలు పౌండేషన్‌కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కెవస్‌రాంబాబు విద్యార్థులు సానిటేషన్, మిడ్ డే మీల్స్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి బాధ్యత మరవకూడదు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని వట్టిచెరుకూరు మండ లంలోని ముట్లూరు గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ పాఠశా లలో మై ఛాయిసెస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత గ్రామజ్యోతి పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకి ల్యాంప్ సంస్థ కోఆర్డినేటర్ కొండపల్లి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పధానోపాధ్యా యురాలు జోస్‌మేరీ మాట్లాడుతూ సమాజంలో పరిచయంలేని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ల్యాంప్ సంస్థ ప్రతినిధి తురకా మం గయ్య కొవెలమూడి సర్పంచ్ ఆళ్లసాంబ శివరావు, వట్టిచెరుకూరు సెక్టార్ సూపర్వైజర్ఉషారాణి, అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - తెనాలి

కొల్లిపర మండలం కుంచవరం గ్రామంలో ఈనెల 20న గుంటూరుకు చెందిన ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ డివిల్ కాంతారావు, పోస్ట్‌చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు టి శ్రీనివాసరావు వెల్లడించారు. పోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుం దన్నారు. సమావేశంలో కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు షేక్ ఖలీల్, కె వాసుదేవ నాయుడు, డి చక్రవర్తి చౌదరి, జి. హరికృష్ణ పాల్గొన్నారు.

మహిళా నర్సింగ్ అభ్యర్థులకు జర్మనీ భాషపై శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

నిరుద్యోగ ఎస్సీ/ఎస్టీ మహిళా నర్సింగ్ డిగ్రీ అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగ నియామకాలు కల్పించటానికి ప్రభుత్వం తీసుకున్న వినూత్న కార్యక్రమంలో భాగంగా జర్మన్ భాషను అభ్యసించడానికి 8 నుండి 10నెలల పాటు రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాన్ని అందిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి యు.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులు కోరుతున్నామని, ఆగస్టు 1 నుండి గుంటూరులోని బిఆర్ స్టేడియం ఎదురుగా ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ప్రారంభించనున్నట్లు చెప్పారు. 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, బిఎస్సీ నర్సింగ్, రెండేళ్ల క్లినికల్ అనుభవంతోగానీ, జిఎన్ఎం, మూడేళ్ల క్లినికల్ అనుభవం కలిగిన వారు అర్హులని తెలిపారు. కావున ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళా నర్సింగ్ అభ్యర్థులు దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులాలు, సంక్షేమం, సాధికారత అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు 8333040217 నంబరులో సంప్రదించాలన్నారు.

త్వరలో ఏపీ గ్రీన్ హైడ్రోజన్ అసోసియేషన్

అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్లో నిర్ణయం - ముగిసిన ఎస్ఆర్ఎం గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించిన జాతీయ స్థాయి గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినిమయం, పెట్టుబడులు వంటి అంశాలపై ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. త్వరలో అమరావతిని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా అభివృద్ధి చేయనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ అసోసియేషన్ ను ఏర్పాటు చేయాలని నివేదికలో పొందుపరచనున్నామని ఏపీ రెన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు మీడియాకు వెల్లడించారు. ఈ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలువురు పారిశ్రామికవేత్తలు, వర్సిటీ నిపుణులు, మేధావులు సభ్యులుగా ఉంటారని వివరించారు.

ఆకట్టుకున్న ప్లీనరీ సెషన్స్: గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ సందర్భంగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ప్లీనరీ సెషన్స్ వర్ధమాన పరిశోధకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన నిపుణులను యూనివర్సిటీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేసింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య నారాయణరావు, యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, రెన్యువబుల్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకరా బాబు, సుజిత్ పిల్లై, సమ్మిట్ కన్వీనర్ డాక్టర్ మారం పార్థసారధి సుజిత్ కల్లూరి తదితరులు పాల్గొన్నారు.

ఔషధ తయారీలో ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ముబారక్

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో డిపార్టుమెంటు ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీసు, ఫార్మాసుటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ శాఖ సంయుక్తంగా ఔషధ తయారీ రంగంలో ఉపాధి అవకాశాలపై సదస్సు నిర్వహించారు. సదస్సులో ఫార్మావిజ్ ప్రతినిధి ముబారక్.షేక్ మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులకు ఔషధ తయారీ, విశ్లేషణ, విక్రయాలు, విద్య, పరిశోధన, రెగ్యులేటరీ అఫైర్స్‌తో పాటు ఔషధ నియంత్రణలాంటి రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు.వీటికితోడు కార్పొరేట్ ఫార్మసీ రంగంలో ఫార్మకోవిజిలెన్స్, క్లినికల్ రీసెర్చ్, క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్, క్లినికల్‌సాస్, మెడికల్ కోడింగ్, మెడికల్ డివైజస్, నూతన ఔషధ అనుమతులు పొందే రంగాలలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు బి.ఫార్మసీ డిగ్రీతో పాటు తాము ఎంచుకున్న రంగంలో శిక్షణ పొందటం ద్వారా వారికి నచ్చిన రంగంలో ఉపాధి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదనరావు గారు ముఖ్య అతిధి కి తమ అభినందనలు తెలియచేశారు. ఈ సమావేశంలో ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష పాల్గొన్నారు.

మలినేని కాలేజీలో రోబోటిక్స్‌పై ముగిసిన బూట్‌క్యాంప్

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు : మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో హాక్‌బోట్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్, ఎఐపై వారం రోజులపాటు నిర్వహించిన బూట్‌క్యాంప్ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎం.పెరుమాళ్లు మాట్లాడుతూ విద్యార్థినుల ప్రతిభను మెరుగుపరిచేందుకు ఈ హ్యాకథాన్ దోహదపడుతుందన్నారు. డైరెక్టర్ కె.వెంకటేశ్వం రావు మాట్లాడుతూ టెక్నాలజీ ట్రెండింగ్‌లో మలినేని విద్యార్థులు ముందంజలో ఉన్నారన్నారు. హాక్‌బోట్స్ సీఈఒ మహాన్ మాట్లాడుతూ నేటి సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా ఎఐ టెక్నాలజీతో రోబోటిక్స్‌ను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, ఎఐడిఎస్ హెడ్ డాక్టర్ ఛార్లెస్ జయరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రజక కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు 45వ డివిజన్ లో రజక కమ్యూనిటీ హాల్ కు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం శంకుస్థాపన చేశారు. రూ. 50 లక్షలతో కొరిటపాడు మహాప్రస్థానం నుండి ముత్యాల రెడ్డి నగర్ మెయిన్ రోడ్ వరకు దెబ్బతిన్న రహదారి భాగానికి, రిటైనింగ్ వాల్, సిసి రోడ్డుకి, రూ.21.50 లక్షలతో గౌతమి నగర్ 6వ లైన్‌లో రజక కాలనీ కమ్యూనిటీ హాల్ భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ రూ.71.50 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరావు, నూహన్ నజీర్, దుడికి సాంబయ్య, షేక్ రఫీ, నాగులు మీరా,శంకర్,రామారావు, నాగరాజు, సంజీవ్ రావు, గుర్రం ప్రసాద్, మొవ్వ వేణు బాబు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఆర్‌వోబిగా నందివెలుగు బ్రిడ్జి

నేరప్రవృత్తిని ప్రోత్సహించొద్దు - జగన్‌కు కేంద్ర మంత్రి పెమ్మసాని సూచన

రూ. 36.91 కోట్లతో పునర్‌నిర్మాణ పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమాజంలో యువతను సన్మార్గం వైపు నడిపించాల్సిన నాయకులు వారిని నేరప్రవృత్తికి అలవాటు పడేలా ప్రోత్సహించేలా మాట్లాడటం తగదని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. నందివెలుగు ఆర్‌వోబి పునర్ నిర్మాణ పనులకు శనివారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ సినిమాల్లో వచ్చే డైలాగులను ఒంటపట్టించుకునేలా యువతను ప్రోత్సహించడం నాయకులకు తగదన్నారు. నేరాలను ప్రోత్సహించడం తేలిక...తరవాత ఆ నేరస్తుడు ఎవరిపైనైనా దాడి చేయవచ్చు...సమాజం అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. యువత అభివృద్ధికి పాటుపడాల్సిన నాయకులు ఇలా సమర్ధించడాన్ని ఆయన ఖండించారు. నందివెలుగు బ్రిడ్జి తెనాలికి వెళ్లేవారికి అనుసంధానం కాదు...గుంటూరు అభివృద్ధికి పునాది అన్నారు. ఈ బ్రిడ్జికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నంది వెలుగు బ్రిడ్జ్"గా కృతనిశ్చయంతో నామకరణం చేస్తున్నామన్నారు. 2014లోనే రూ.31 కోట్లతో బ్రిడ్జకు టిడిపి ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, రాష్ట్ర వాటాలో రూ.8 కోట్లు ఇవ్వకపోవడంతో వైసిపి హయంలో ఈ నిర్మాణం పూర్తిగా ఆగిపోయిందన్నారు. తాను కేంద్ర మంత్రి అయిన తరువాత బ్రిడ్జిని పూర్తి చేసేందుకు కేంద్రం నుంచి రూ.31 కోట్లు మంజూరు చేయించానన్నారు. కేంద్రాన్ని ఒప్పించి పూర్తి నిధులు పొందగలిగామన్నారు. ఈ బ్రిడ్జ్ పూర్తయిన తర్వాత, రైల్వే అడ్డంకులు తొలగి, పట్టణ ట్రాఫిక్‌కు చాలా ఉపశమనం కలుగుతుందన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా నిలిచిన బ్రిడ్జ్ పనులకు తిరిగి శ్రీకారం చుట్టామన్నారు. 8 నెలల్లో బ్రిడ్జ్ పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణంను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే నిధులు తీసుకువచ్చి పనులు ప్రారంభించిందన్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మలివిడత భూ సమీకరణపై ప్రతిష్టంభన

వీక్షణం

అమరావతి రాజధాని నిర్మాణం విస్తరణలో భాగంగా రెండోదశ భూ సమీకరణపై ప్రతిష్టంభన నెలకొంది. తాడికొండ, తుళ్లూరు, అమరావతి, పెదకూరపాడు మండలాల్లోని దాదాపు 22 గ్రామాల్లో భూ సమీకరణ జరుగుతుందా లేదా అన్న అంశం రైతుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు 14 గ్రామాల్లో గ్రామసభలను పూర్తి చేశారు. పలు గ్రామాల్లో మిశ్రమ స్పందన వచ్చింది. తాడికొండ మండలంలోని అన్ని గ్రామాల్లో దాదాపుగా వ్యతిరేకత కన్పించింది. మొత్తం 42,226 ఎకరాలను సమీకరించేందుకు సిఆర్డీఏ ఆథారిటీ ఆమోదం తెలిపింది. ఈమేరకు ఈనెల ఒకటో తేదీన ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై ఇంటా బయటా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత వ్యక్తం అయినట్టు వార్తలు వచ్చాయి. ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ మలి విడత సమీకరణకు సానుకూలంగా లేరని తెలిసింది. 2015లో భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించి, రాజధానిలో అభివృద్ధి పనులు పూర్తి అయిన తరువాత విస్తరణ గురించి ఆలోచిస్తే బాగుంటుందని పవన్ కల్యాణ్ సూచించినట్టు తెలిసింది. దీంతో ఎంతో దూకుడుగా వ్యవహరించిన సిఆర్‌డిఏ అధికారులు గత 20 రోజులుగా సమీకరణ ప్రక్రియను నిలుపుదల చేసినట్టు చెబుతున్నారు. అంతేగాక మలి విడత భూ సమీకరణపై తొలి విడత సమీకరణలో భూములు ఇచ్చిన రైతులు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. తమకు పాట్లు ఇవ్వకుండా బయట ప్రాంతాల్లో మళ్లీ సమీకరణ చేపడితే తమ ప్లాట్లుకు విలువ ఎలా పెరుగుతుందని 29 గ్రామాల రైతులు ప్రశ్నిస్తు న్నారు. అంతేగాక ఎప్పుడు పూర్తవుతాయో తెలియని కొత్త ప్రాజెక్టులు చేపట్టడం కన్నా 29 గ్రామాల్లో మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టాల్సిన నిర్మాణాలు, నవ నగరాలు పూర్తి చేయగలిగితే రాజధాని రైతుల్లో మోములో సంతోషం కన్పిస్తుంది. రాజధానిలో జనసాం ద్రత పెరిగే చర్యలు ఏవీ చేపట్టకుండా కొత్త ప్రాజెక్టులు వచ్చే పరిస్థితి కన్పించడం లేదు. ఐ ఎ ఎస్, ఐపిఎస్ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధుల గృహ సముదాయాలు, ఉద్యోగుల ఇళ్ల నిర్మాణం పూర్తయి వారు అక్కడ నివాసం ఉంటేనే జనసాంద్రత పెరుగుతుంది. వీరితో పాటు సాధారణ, మధ్య తరగతి వర్గాల నివా సాలు 29 గ్రామాల పరిధిలోనే పెరిగితేనే రాజ ధాని వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రభు త్వం ఈ దిశగా అడుగులు వేయడం లేదు. రాజ ధాని నిర్మాణం ప్రారంభించి 10 ఏళ్లు అయినా 2014లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయో ఇప్పటికీ అన్నే కుటుంబాలు ఉన్నాయి. నివశించే జనాభా, నిత్యం రాకపోకలు పెరగకుండా రాజధానిలో రైతుల ప్లాట్లకు ధరలు పెరిగే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. 2015లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం 217 కిలో మీటర్ల పరిధిలో అభివృద్ధి చేసేందుకు రూ.64 వేల కోట్లు అవసరం అవుతాయి. ఇప్పటికి ఇందుకు సంబంధించి రూ.42 వేల కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలి చారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచారు. రూ.20,400 కోట్ల విలువైన పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించారు. ప్రపంచబ్యాంకు నుండి రూ.15 వేలకోట్లు, హడ్కో జర్మనీ బ్యాంకుల రూ.20 వేల కోట్ల రుణం పొందారు. రాజధానిలోని 29 గ్రామాలకు చెందిన 30 వేల మంది రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లు ఇవ్వకుండా మలివిడత భూ సమీకరణకు వెళితే ప్రభుత్వానికి ఆర్థిక భారం, రైతులకు అసంతృప్తి పెరగడం తప్ప ఈ విడతలో ఆశించిన ప్రయోజనాలు దక్కవని నిపుణులు సూచిస్తున్నారు. గతంలో రూపొందించిన ప్రణాళిక ప్రకారం 217 చదరపు కిలోమీటర్ల రాజధాని చుట్టూ ఇన్నర్ రింగురోడ్డు, అవుటర్రింగురోడ్లు నిర్మించి అక్కడ వ్యాపారాభివద్ధి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తే ప్రజల రాకపోకలు ప్రారంభం అవుతాయి. తద్వారా ఆర్థిక కార్యకలాపాలు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో మలివిడత భూ సమీకరణ శ్రేయస్కరం కాదని కూటమి నాయకులే అభిప్రాయపడుతున్నారు. మలి విడత సమీకరణ ప్రభావంతో జిల్లా మొత్తం మీద దాదాపు లక్ష ఎకరాలకుపైగా సాగు ఉపసంహరణ చేపట్టారు. ఇప్పటికే జిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో వ్యవసాయ భూమి ఇతర రంగాలకు మళ్లించారు. దీంతో వ్యవసాయం దెబ్బతింది. ఉపాధి పెరగకపోగా తగ్గిపోతోంది. ప్రధానంగా భూములపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు, రైతులు, ఉత్పత్తుల క్రయ విక్రయదారులు బాగా నష్టపోతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

జిఎంసికి స్వచ్ఛ అవార్డుపై 21న సన్మాన సభ

ప్రజాశక్తి-గుంటూరు

స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా స్వచ్ఛత ప్రమాణాలలో ఉన్నత స్థానాల్లో నిలిచిన నగరాల్లో 3 నుండి 10 లక్షల జనాబా ఉన్న నగరాల జాబితాలో గుంటూరు నగరపాలక సంస్థ జాతీయ అవార్డు అందుకున్న నేపథ్యంలో ఈనెల 21న వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో ఉదయం 10 గంటలకు సన్మాన సభ నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షత వహిస్తారని, జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. కావున నగరంలోని ఎన్‌జిఒలు, సీనియర్ సిటిజన్లు, స్టేక్ హెూల్డర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ అవార్డు సాధించటంలో ముఖ్యపాత్ర పోషించిన పారిశుధ్య కార్మికులు, మేస్త్రీలకు, శానిటరీ సెక్రటరీలు, శానిటరీ ఇన్స్పెక్టర్లకు, యస్.యస్‌లకు, స్టేక్ హోల్డర్లకు, ప్రజాప్రతినిధులకు సన్మానం జరగుతుందన్నారు.

వీధి వ్యాపారుల గుర్తింపు కార్డులకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో వీధి వ్యాపారులు ప్రతి ఒక్కరు జిఎంసి జారీ చేసే గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, కార్డు లేకపోతే వీధి వ్యాపారానికి అనుమతి ఉండదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చివరి అవకాశంగా గుర్తింపు కార్డుల దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 20 నుండి 25వ తేదీ వరకూ జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, నిర్దేశిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు ఫారంతోపాటు వ్యక్తిగత ఫోటో (వ్యాపారం చేస్తున్న పాస్‌పోర్ట్ ఫోటో), కుటుంబ సభ్యుల ఫోటో (14 సంవత్సరాలు పైన వయస్సు ఉన్న వారు మాత్రమే), ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, ఫోన్ నంబర్, బ్యాంకు అకౌంట్ నకలు పత్రాలను జత చేయాలన్నారు. కేటాయించిన గుర్తింపు కార్డుల ప్రామాణికతతో వారు నిర్వహించే వ్యాపారాల మేరకు జిఎంసి ఏర్పాటు చేయనున్న వెండింగ్ జోన్లలో స్థల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.